శ్రీ దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
బుధవారం 18 డిసెంబర్ 2024 : పేజీలు 8

## టీటీడీ చైర్మన్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ముక్కా రూపేష్ రెడ్డి



రైల్వేకోడూరు, మేజర్ న్యూస్ ఓబులవారిపల్లి మండలం బిజెపి నాయకులు ముక్క రూపేష్ రెడ్డి మంగళవారం ఉదయం తిరుమల టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిటిడి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తిరుమలలో చైర్మన్ తీసుకుంటున్న చర్యలు అద్భుతంగా ఉన్నాయని, భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా ఆధ్యాత్మికంలో తిరుమలను అగ్రస్థానంగా నిలిపేందుకు ఆయన చేస్తున్న కృషి అద్భుతమని తెలియజేశారు.

# జిల్లా ఆర్థిక ప్రగతికి బ్యాంకర్ల సహకారం అవసరం

### డిసిసి, డిఎల్ఆర్సి బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు




కడప, మేజర్‌న్యూస్ : సమాజ ఆర్థికాభివృద్ధి తోపాటు.. జిల్లా ఆర్థిక ప్రగతిలో బ్యాంకర్ల భాగస్వామ్యం, సహకారం ఎంతైనా అవసరం అని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ, డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ బ్యాంకర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో.. జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్దేశించిన పలురకాల ఋణ లక్ష్యాలు, సాధించిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రుణాలు అందించడంలో సెప్టెంబర్ మాసంతానికి గాను.. వైఎస్ఆర్ జిల్లా పురోగమనంలో కొనసాగుతున్నందుకు బ్యాంకర్లను అభినందించారు. బ్యాంకర్లు సమర్థవంతంగా పని చేస్తేనే.. ఆర్థిక వ్యవస్థ మరింత దృఢంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా జిల్లాలో డీఆర్డీఏ, మెప్మా పరిధిలోని అన్ని స్వయం 5లో

# కమిషనర్ గారు..

## అక్రమంగా పెట్టిన బంకును తొలగించడంలో మీనమేశాలెందుకు...!

### విద్యార్థుల తల్లిదండ్రులు వేడుకున్న ఆలకించని కమిషనర్.

### మున్సిపల్ చైర్మన్ ముఖ్య అనుచరుడు కావడంతో బంకును తొలగించేందుకు ఆసక్తి చూపని కమిషనర్..

### అక్రమంగా పెట్టిన బంకును తొలగించాలంటు గతంలో మున్సిపల్ సమావేశంలో టిడిపి ఫ్లోర్ నిరసన వ్యక్తం చేసిన చర్యలు చేపట్టని కమిషనర్.



బద్వేల్, మేజర్‌న్యూస్ : బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డు ఎస్టీ కాలనీకి చెందిన ప్రభుత్వ పాఠశాల స్థలంలో అక్రమంగా ఏర్పాటు చేసినబంకును తొలగించాలంటూ మునిసిపల్ కమిషనర్‌కి విద్యార్థుల తల్లిదండ్రులు వేడుకున్న తొలగించేందుకు కమిషనర్ ఆసక్తి చూపడం లేదని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ లేక పోవడంతో కాళీ ప్రదేశంలో మున్సిపల్ చైర్మన్ రాజ గోపాల్ రెడ్డి ముఖ్య అనుచరుడు పాఠశాల స్థలంలో అక్రమంగా బంకును ఏర్పాటు చేసుకొని వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నాడు. పాఠశాల ఆవరణంలో అక్రమంగా బంకుఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతారని తల్లిదండ్రులు నిరసన వ్యక్తం చేసి అప్పటి మునిసిపల్ అధికారులు ఈ విషయంపై ఫిర్యాదు చేసినప్పటికీ వైసిపి నాయకులు ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు పాఠశాల ఆవరణంలో బంకును ఏర్పాటు చేయకుండా అడ్డగించలేకపోయారని పలువురు విమర్శిస్తున్నారు. వైసిపి ప్రభుత్వంలో పాఠశాల మరమ్మత్తులో భాగంగా చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు చేసేందుకు విధులు మంజూరు చేసినప్పటికీ వైసీపీ నాయకుడు బంకును అక్రమంగా ఏర్పాటు చేయడం వల్ల ప్రహరీ గోడ పూర్తి నిర్మాణం చేయలేకపోయారు. అదేవిధంగా ఈ విషయంపై గత ప్రభుత్వంలో విద్యార్థులు తల్లిదండ్రులు మునిసిపల్ అధికారులకు అక్రమంగా పెట్టిన బంకును తొలగించాలని మొరపెట్టుకున్న మున్సిపల్ చైర్మన్ ముఖ్య అనుచరుడు కావడంతో అధికారులు బంకును తొలగించే దానికి ఏమాత్రం పట్టించుకోక పోవడం 6లో

## రోడ్డు ప్రమాదంలో

# యువ ట్రైనీ డాక్టర్ మృతి



రైల్వేకోడూరు (రూరల్) మేజర్ న్యూస్ రైల్వే కోడూరు మండలంలోని లక్ష్మీంగారిపల్లి సమీ పంలో యువ ట్రైనీ డాక్టర్ అనంత పురం నకు చెందిన అనస్థీషియా ట్రైనీ డాక్టర్ మహేంద్ర 21 సంవత్సరాల కలిగిన యువకుడు తిరుపతి లో కోర్సు చదువుతున్న యువ డాక్టర్ లారీ బైక్ మీద వెళుతుండగా లారీని ఢీ కొనడంతో ప్రాణాలను కోల్పోయారని స్థానికులు తెలిపారు.ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అనంతపురాన్నుంచి తిరుపతి కాలేజీకి బైక్ మీద పోతుండగా ప్రమాదం జరిగింది. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి : మంత్రి ...4లో

# శాశ్వత భూసమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు



## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

సంబేపల్లి,మేజర్ న్యూస్ జిల్లాలో శాశ్వత భూ సమస్యల పరిష్కారా నికి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సంబేపల్లి మండలం గుంటపల్లి గ్రామంలో జరిగే రెవెన్యూ సదస్సుల కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో నూటికి 90 శాతానికి పైగా భూ సమస్యలు ఉన్నాయని భూసమస్యల పరిష్కారానికి ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగు తుందన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రధానంగా భూ అక్రమణలు, 22 భూముల అక్రమాలతో పాటు, పలు రెవెన్యూ సమస్యలపై ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి ఆన్లైన్ చేయడంతో పాటు నిర్ణీత గడువులోగా సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగు తుం దన్నారు. అధికారులు రెవెన్యూ సదస్సులను సీరియస్‌గా తీసుకుని భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందనే నమ్మకాన్ని ప్రజలకు కల్పించి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఇకనుంచి భూ బాధితులను పదేపదే కార్యా లయాల చుట్టూ తిప్పుకోకుండా రెవెన్యూ సదస్సులలో వచ్చే అర్జీలను వీలైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. రెవిన్యూ సదస్సుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రాబోయే రోజులలో జిల్లాలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు సిబ్బంది తమ వంతు బాధ్యతగా పని చేయాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి బాధితుల నుంచి ఆర్జీలు స్వీకరించారు.

## రైతులకు మెరుగైన సేవలు అందించాలి

### ఎన్జీరంగా విస్తరణ సంచాలకులు : శివ నారాయణ

చింతకొమ్మదిన్నె , మేజర్‌న్యూస్: రైతులకు మరిన్ని మెరుగైన సేవలు అందించాలని కోరారు,ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం సంచాలకులు డాక్టర్ జి.శివ నారాయణ మంగళవారం నాడు స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం ఊటుకూరు సందర్శించి పలు రికార్డులను తనిఖీ చేసి తగు సలహాలు సూచనలు అందజేశారు ,ఈ సందర్శనలో భాగంగా అయన కెవికె యొక్క సాంకేతిక కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి,వాటి పురోగతిపై చర్చించారు,రైతులకు మరిన్ని మెరుగైన సేవలు అందించాలని తెలిపారు, అలాగే కె.వి.కె నమూనా క్షేత్రంలోని వర్మి కంపోస్టు తయారీ కేంద్రాన్ని, పుట్టగొడుగుల పెంపక కేంద్రాన్ని,కోళ్లు,గొర్రెలు,మేకల పెంపక కేంద్రాన్ని,యంత్ర పరికరాలను సందర్శించి పలు కీలక సూచనలు అందజేశారు, అలాగే కేవీకే యొక్క సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన చిరుధాన్యాల విలువల జోడింపు పరిశ్రమను సందర్శించారు, ఈ కార్యక్రమంలో కె వి కే సమన్వయకర్త డాక్టర్ ఏ వీరయ్య,ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ కే అంకయ్య కుమార్,కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ టి మహేష్ బాబు,డాక్టర్ కే సాయి మహేశ్వరి,డాక్టర్ మానస, డాక్టర్ ఐ సురేష్ కుమార్ రెడ్డి మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజం అందరి బాధ్యత



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి చేయాలని పురపాలక కమిషనర్ రాముడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం మున్సిపల్ కమిషనర్ డి రాముడు ఆదేశానుసారం పురపాలక సంఘ పరిధిలోని పార్నపల్లి రోడ్డు నందు గల పలు దుకాణాలపై మున్సిపల్ ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ యన్. రాఘవేంద్ర ఆధ్వర్యంలో శానిటేషన్, ఎన్విరాన్మెంట్ సెక్రటరీ లతో కలిసి ప్రభుత్వ నిషేధిత ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ క్యారీబ్యాగుల పై రైడింగ్ నిర్వహించి వాటిని స్వాదీనం చేసుకున్నారు. ఈ ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల అమ్మకం చేసే అంగళ్ళ లైసెన్సులు రద్దు చేయడమే కాకుండా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు కూడా ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు వాడకుండా ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులు,జూట్ బ్యాగుల,స్టీల్ క్యారియర్లు వాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది హొటల్స్ దుకాణదారులు తదితరులు పాల్గొన్నారు.

## పెండ్లిమర్రి సెక్షన్ రివ్యూ సమావేశం



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : ఇసుకపల్లె సబ్‌స్టేషన్‌లో పెండ్లిమర్రి సెక్షన్ రివ్యూ మీటింగ్ నందు కడప ఎగ్జ్యుక్యూటివ్ ఇంజనీర్ నాయక్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేకంగా, స్లాబ్ లిస్టు, 2 నెలల నాట్ ఫెయిడ్ ,ఎస్సీ ఎస్టీ అరియర్స్, మరియు అగ్రికల్చర్ అరియర్స్ గురించి ప్రతి ఒక్క సిబ్బందికి సర్వీస్ ప్రకారం రివ్యూ చేసి చెప్పడం జరిగింది ప్రతి ఒక్కరూ స్లాబ్ డిసి లిస్టు జీరో చేయవలసిందిగా డిసెంబర్ నెల ఆదేశించడం అయినది కనుక ప్రతి ఒక్కరికి గిఫ్ట్ ప్యాక్‌తో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎ.ఇ. జె.రామయ్య, జూనియర్ ఇంజనీర్ శివ, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గోన్నారు.

## మైదుకూరు మండల పెన్షనర్ల కమిటి కార్యవర్గం



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు సాయినాధపురం ప్రాధమిక పాఠశాల ఆవరణంలో మైదుకూరు మండల పెన్షనర్ల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మైదుకూరు మండల పెన్షనర్ల కమిటి నూతన కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సి.సుబ్బరాయుడు, ప్రధానకార్యదర్శి ఎ. వెంకటరమణయ్య, ఉపాధ్యక్షులు పి. సుబ్బారెడ్డి, కార్యదర్శి బి. సుబ్బరాయుడు, కోశాధికారి ఎం. రామాంజనేయరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఎన్. క్రిష్ణారెడ్డి, పి. ఖాజా హుస్సేన్, బి. రామకృష్ణారెడ్డి, యం. ఓబుళరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు యం. సాంబశివారెడ్డి, వై.వి. చలమయ్యలను ఎన్నుకున్నారు.

## ఘనంగా వైఎస్ షర్మిల రెడ్డి జన్మదిన వేడుకలు



కాశినాయన, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి పుట్టినరోజు సందర్భంగా, కడప జిల్లా అధ్యక్షురాలు మరియు బద్వేల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎన్ డి విజయ జ్యోతి ఆధ్వర్యంలో, బద్వేల్ నియోజకవర్గం లోని కాశినాయన మండలంలో గల, వృద్ధ మరియు అనాథ శరణాలయం (బాలమ్మ సత్రం)లో పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విజయ జ్యోతి మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న గొప్ప నాయకురాలు వైయస్ షర్మిల రెడ్డి అని ,దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి నిజమైన వారసురాలుగా రాష్ట్ర ప్రజలకు సరైన నాయకత్వం వహిస్తారని, విజయ జ్యోతి ఆమెను కొనియాడారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ షర్మిలా రెడ్డి నాయకత్వంలో పుంజుకోవడం ఖాయమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు అన్వర్, కాంగ్రెస్ నాయకులు గుర్రప్ప చౌడేశ్వర రావు, సాల్మాన్, భాష తదితరులు పాల్గొన్నారు.

## సీకెనాల్ డిస్ట్రిబ్యూటరీ ఛానల్ కమిటీ 13 చైర్మన్‌గా రెడ్యం రవీంద్రారెడ్డి



ఖాజీపేట, మేజర్‌న్యూస్ : కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ 13 చైర్మన్గా రెడ్యం రవీంద్రారెడ్డిని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత శనివారం నాడు జరిగిన సాగునీటి ఎన్నికల్లో చిన్న ముక్క పల్లె నీటి సంఘానికి అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన రెడ్డెం రవీంద్రారెడ్డిని నేడు సైతం 13 డిస్ట్రిబ్యూటరీ ఛానల్ కమిటీ చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా రెడ్యం రవీంద్రారెడ్డి మాట్లాడుతూ శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ సహకారము, ఆశీస్సులతో చేపట్టిన ఈ బాధ్యతను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ రైతన్నలకి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ కాలువలకు సంబంధించిన ప్రతి సమస్యను పరిష్కరించడంలో ముందుంటానని తెలిపారు. అలాగే వైస్ చైర్మన్ గా పత్తూరు నీటి సంఘం అధ్యక్షులు నంద్యాల వెంకటసుబ్బయ్య ఎన్నికయ్యారు ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ తనకు తన మీద నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన సుధాకర్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలుపుతూ తాను, తమ చైర్మన్ ఇరువురము ఎల్లవేళలా రైతన్నలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు.

## సాగునీటి సంఘాల డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్‌గా మారెడ్డి జోగి రెడ్డి



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : పులివెందుల సాగునీటి సంఘాల డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్‌గా సింహాద్రిపురం మండల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి జోగిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జోగిరెడ్డి మాట్లాడుతూ సాగునీటి సంఘాల ఎన్నికలలో కూటమి సత్తా చాటుకుందని, పలివెందుల నియోజకవర్గం లో 29 సాగునీటి సంఘాలను తెదేపా ఏకగ్రీవంగా గెలుచుకోవడం జరిగిందని, రైతులకు ఏ సమస్య తలెత్తినా అందుబాటులో ఉంటానని, చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కుల మత తరతమ్యం లేకుండా అభివృద్ధి పరిపాలన సాగించడం ఒక చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని, పులివెందుల నియోజకవర్గం లో వైసిపి పేరు కనుమరుగయిపోయే రోజులు దగ్గరలోని ఉన్నాయని, పులివెందుల ప్రాంతంలో ఏ ఆపద వచ్చిన బీటెక్ రవి అందుబాటులో ఉంటూ ప్రజా సేవే లక్ష్యంగా పనిచేయడం జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితోనే గ్రామాలు అభివృద్ధి

### ఎంపీడీవో రమణారెడ్డి




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టిగా ప్రభుత్వ అంశాలను అమలు చేస్తే గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీడీవో రమణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పోరుమామిళ్ల అభివృద్ధి కార్యాలయం పరిధిలోని స్త్రీ శక్తి భవనంలో గ్రామాలలో ఎల్ ఎస్ డి జి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనపై సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు , అధికారులు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంపై దృష్టి సారి%శీ%చాలన్నారు. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కోసం నిర్దేశించిన లక్ష్యాలను చేరే దిశగా కృషి చేయాలన్నారు. పారిశుద్ధ్యం, తాగునీరు, మహిళా సాధికారత, చిన్నారుల భద్రత, నీటి వనరులను కాపాడటం వంటి వాటిని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఓబన్న, కార్యదర్శులు ఓబులేష్, హరికృష్ణ వివరించారు. కార్యక్రమంలో సర్పంచులు చిత్త రవి ప్రకాష్ రెడ్డి, యనమల సుధాకర్, కల్లూరు రమణారెడ్డి, ఎంఈఓ బాల అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో భాగస్వామ్యం కండి : ఎంపీడీవో నాగార్జున



రైల్వేకోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ రైల్వే కోడూరు మండలంలో పని చేస్తున్న ఉద్యోగస్తులు అభివృద్ధిలో భాగస్వాములు చేరాలని రైల్వేకోడూరు ఎంపీడీవో సిహెచ్ నాగార్జున అన్నారు. మంగళవారం రైల్వేకోడూరు ఎంపీడీవో కార్యాలయ సమావేశంలో నందు మండల స్థాయి అధికారులతోనూ, సర్పంచులతోనూ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి సమృద్ధి గల గ్రామము, పరిశుభ్రమైన, పచ్చని అయినా స్వయం సమృద్ధి తో మౌలిక సదుపాయాలు గల గ్రామము సామాజిక న్యాయము, సామాజికంగా భద్రత కలిగిన గ్రామము సుపరిపాలన కలిగిన గ్రామము మహిళా స్నేహపూర్వక గ్రామము ఆరోగ్యవంతమైన గ్రామము బాలహిత పంచాయతీలో తదితర వాటిపై ప్రతి ఒక్క అధికారి పూర్తిస్థాయిలో అవగాహన కలిగి పని చేయవలెనని ఆయన సూచించారు. ముఖ్యంగా రానున్న వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పరిశుభ్రత పాటించాలని, ముఖ్యంగా క్రిమి కీటకాలు ప్రబలకుండా గ్రామపంచాయతీ కార్యదర్శులు పనిచేయాలని సూచించారు. బాల్య వివాహాలను అరికట్టడం, పచ్చదనాన్ని పెంపొందించడం తదితర వాటిపై అధికారులు స్వేచ్ఛగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం వసుంధర, ఏవో చంద్ర రాజు, పంచాయతీ సెక్రెటరీ హరిబాబు, సర్పంచులు దార్ల చంద్రశేఖర్, యజ్ఞం చంద్రశేఖర్, దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు, ఆనాల కవితా చంగల్ రెడ్డి, రామకృష్ణ ,నాయిని హరికృష్ణ రెడ్డి తోపాటు పలువురు సచివాలయ సిబ్బంది ఆరోగ్య శాఖకు సంబంధించిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీబోర్డు మెంబర్‌ను కలిసిన పోతుల సాయినాథ్



ములకలచెరువు, మేజర్‌న్యూస్ : తంబళ్లపల్లి నియోజకవర్గం జన సేన ఇన్చార్జి పోతుల సాయినాథ్ హైదరాబాద్ నొవోటల్ నందు టీటీడీ బోర్డు మెంబర్ శ్రీ బురగపు అనంద సాయిని మర్యాదపూర్వకంగా తంబళ్లపల్లె నియో జకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్ ఆర్ట్ డైరెక్టర్ సాహిసురేష్ కలవడం జరిగింది.

# రాష్ట్రవ్యాప్తంగా 74 లక్షలు దాటిన టిడిపి సభ్యత్వాలు



ములకలచెరువు, మేజర్ న్యూస్ : తంబళ్లపల్లి నియోజకవర్గం ములకలచెరువు మండలం, దేవల చెరువు పంచాయతీ నందు టిడిపి సభ్యత్వ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధిగుత్తికొండ త్యాగరాజు పాల్గొని టిడిపి సభ్యత్వం తీసుకుంటే టిడిపి కార్యకర్తగా గుర్తింపు పొందడమే కాకుండా ఐదు లక్షల రూపాయలు వ్యక్తిగత భీమా వర్తిస్తుందని తెలియజేశారు. తంబళ్లపల్లి నియోజకవర్గంలో నేటికీ 55,000కు దగ్గరగా ఉన్నాయని.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపరిపాలన, టిడిపి పార్టీ పట్ల ఆకర్షితులై ప్రజల స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సభ్యత్వాల స్వీకరిస్తున్నారని ఇది హర్షించ దగ్గ విషయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తం నాయుడు, శ్రీనివాసులు, సాయికుమార్, రాము, బుడిగి శంకర, లావు రామచంద్ర, సిద్ధప్ప, సోమశేఖర తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలి

## రాజంపేట మండల విద్యాధికారి సుబ్బరాయుడు



రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్ రాజంపేటలోని మన్నూరు జడ్పీ హెచ్ స్కూల్లో ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రమీల అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రత్యేక అవస రాలు కలిగిన పిల్లలను వాళ్లకు సరైన వారి తగ్గట్టుగా విద్యను అందించినట్లయితే వారి భవిష్యత్తు బాగుంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన విద్యా శాఖ అధికారి సుబ్బరాయుడు ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ వారిని మనం ప్రత్యేకంగా చూసుకోవాలి. వైకల్యం ఉన్నవుగా ఎప్పుడు కూడా మనము లోపాన్ని గుర్తు చేయకూడదు వారిలో ఉన్న నైపుణ్యాన్ని తీసుకోవాల్సిన బాధ్యత తల్లితండ్రులొద్దని భవిత్ స్కూల్లో ఉపాధ్యాయునిలు మాధవి నాగమణి ప్రముఖ పాత్ర ఉందని తెలిపారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలను స్కూల్ పంపడం వలన వాళ్లలో మానసిక ధైర్యం ఉల్లాసం ఏర్పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో రాజంపేట విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల చట్టాలను తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని సంక్షేమ పథకాలను చట్టాలను ఉపయోగించుకోవాలని విద్యార్థులకు క్రమం తప్పకుండా భవిత పాఠశాలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమం అనంతరం ఆట పోటీలో గెలుపు పొందిన భవిత స్కూల్ విద్యార్థులకు ఎంఈఓ గారి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భవిత స్కూల్ ఉపాధ్యాయులు ఫిజియోథెరపీస్ రాజంపేట సంఘం సెక్రటరీ వెంకటప్రసాద్ కెసిటి ట్రస్ట్ చైర్మన్ కల్పన పాల్గొని వారికి కేక్ అల్పాహారాన్ని అందించి భవిష్యత్తులో అండగా ఉంటానని తెలిపారు.

# రికార్డులు అప్‌డేట్‌గా ఉంచుకోవాలి

## సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: రికార్డులను ఎప్పటికపుడు అప్ డేట్ చేయాలని జిల్లా ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు స్పెషల్ బ్రాంచ్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం స్థానిక పోలీసు సమావేశ మందిరంలో జిల్లాలోని స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ఖచ్చితమైన సమాచారం వచ్చేలా సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలని సూచించారు. స్పెషల్ బ్రాంచ్ పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ పలు సూచనలు, సలహాలు చేశారు. సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజా రమేష్, సత్యనారాయణ, రాజారెడ్డి, ఎస్సైలు, జిల్లాలోని ఎస్.బి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ కార్యక్రమం

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



చిన్నమండెం, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం చిన్నమండెం మండలం, బోరెడ్డిగారి పల్లెలోని తమ నివాసం నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో భూ సమస్యలు అధికంగా ఉన్నందున ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా సమస్యల పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రజాదర్బార్ లో వచ్చే సమస్యలలో 90 శాతానికి పైగా భూ సమస్యలు ఉన్నాయని వీటి పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. తహసిల్దార్ కార్యాలయాలలోని వీఆర్వోల నుంచి తహసిల్దార్ వరకు గ్రామాలలో పర్యటించి భూ సమస్యలపై ఆరా తీయాలన్నారు. మండల స్థాయిలో పరిష్కారం కానీ సమస్యలు జిల్లా అధికారులకు తెలియజేసి పరిష్కరించాలన్నారు. రాబోయే రోజులలో రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల సమస్యలను మంత్రివర్యులు స్వీకరించి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేయడం జరిగింది.

# మంత్రికి ఘన స్వాగతం పలికిన శెట్టిపల్లె ప్రజలు



సంబేపల్లి, మేజర్ న్యూస్ : మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సంబేపల్లి మండలం శెట్టిపల్లె గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రికి సంబేపల్లి మండల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై గజమాలతో, పూల బొకేలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి పత్రాలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ మంత్రి ఓపికగా విని వీటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శెట్టిపల్లెలో ఏర్పాటు చేసిన విందు భోజనానికి హాజరయ్యారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రైతులకు పకృతి వ్యవసాయంపై అవగాహన

పుల్లంపేట, మేజర్ న్యూస్ పుల్లంపేట మండలంలో ఉడుమ వారి పల్లి, దొండ్లో పల్లి రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీకర్ మాట్లాడుతూ ప్రతి రైతు కూడా పకృతి వ్యవసాయం చేయాలి రభి సీజన్లో పంటలు పెట్టుకోవడం ఈ పంట నమోదు రైతు సేవా కేంద్రం సిబ్బంది ద్వారా చేయించుకోవాలని వివరించడం జరిగింది. పకృతి వ్యవసాయ ఇంచార్జి పి. మస్తాన్ మాట్లాడుతూ సంఘంలోన్ని ప్రతి మహిళా వారింటి సరిపడ కూరగాయలను వారి పెరటీ తోటలోనే పెంచుకొని ఆ కూరగాయల తినడం వలన ఆరోగ్యాని కాపాడుకోవచ్చు. ఈ కార్యక్రమంలో ఉడుమవారిపల్లి వివో ఏ చంద్రకళ మేడం, దొండ్లోపల్లి వివో ఏ జి.మణెమ్మ మహిళా సంఘాల లీడర్లు పాల్గొనడం జరిగింది ఈ సంఘంలోని లీడర్లు వారి ఇంటి ఆవరణలో కిచెన్ గార్డెన్ వేసుకుంటామని తెలియజేయడం జరిగింది. పకృతి వ్యవసాయంలో ఘన జీవామృతం, ద్రవా జీవామృతం, నీమాస్త్రం పొలాల్లో వాడడం వలన అధిక దిగుబడి రావడం జరుగుతుంది. ఏపీఎంఐపీ యస్.నజీర్ హరి, శవ శంకర్ రెడ్డి డ్రిప్పు పరికరాలను 5 ఎకరాల లోపల ఉన్న రైతులకి 90 శాతం సబ్సిడీ లభిస్తుంది ఐదు ఎకరాల పైన ఉన్న వారికి 70 శాతం సబ్సిడీ లభిస్తుంది. పకృతి వ్యవసాయ పద్ధతిలో జీవామృతం ఎలా చేసుకోవాలో చేసి చూపించడం జరిగింది. రైతు సేవ కేంద్రం సిబ్బంది దిలీప్ కుమార్ మాట్లాడుతూ ఈ పంట నమోదు రబిలో చేయించుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎంసీఏ పి. మస్తా, ఏ లోకేశ్వర్ రెడ్డి రైతులు మహిళా సంఘంలోని సభ్యులు పాల్గొనడం జరిగింది.





# ఘనంగా జాతీయ పెన్షనర్స్ దినోత్సవం




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ముని గోపాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించుకున్నారు. మంగళవారం స్థానిక జిఆర్టి హైస్కూల్ నందు మునిగోపాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ పెన్షనర్ల దినోత్సవంలో పెన్షనర్ల పితామహుడు నకారా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.అలాగే జాతీయ పెన్షనర్స్ పార్టీ అవశ్యకతపై కరపత్రాలు విడుదల చేశారు.ఈ సందర్బంగా ఎన్.ముని గోపాల కృష్ణ మాట్లాడుతూ పెన్షనర్ల పితామహుడు నకారా అందించిన సహకారంతోనే నేడు ఉద్యోగులు విశ్రాంత జీవితంలో సంతోషంగా జీవిస్తున్నారని పేర్కొన్నారు. నకారా సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. రాష్ట్ర అధ్యక్షులు పాలంకి సుబ్బరాయన్,ప్రధాన కార్యదర్శి పెద్దన్న గౌడల పిలుపు మేరకు ఆంధ్ర పెన్షనర్స్ పార్టీలో సభ్యులుగా చేరడం జరిగిందని తెలిపారు.పార్టీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ మునిరత్నమయ్య మాట్లాడుతూ జాతీయ పెన్షన్ల దినోత్సవానికి కారణభూతమైన నకారా పెన్షనర్లకు డేట్ అఫ్ బర్త్,డేటాఫ్ రిటైర్మెంట్ అనే తారతమ్యం లేకుండా ప్రభుత్వంపై కేసు వేసి సుప్రీంకోర్టు నుంచి చారిత్రాత్మక తీర్పును తీసుకువచ్చిన మహనీయుడని కొనియాడారు. పెన్షనర్స్ పార్టీకి తనను గౌరవాధ్యక్షులుగా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా పెన్షనర్ల న్యాయమైన కోరికల పరిష్కారానికి పోరాడుతామన్నారు.పలువురు పెన్షనర్స్ పార్టీ సభ్యులు మాట్లాడుతూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించు కోవడానికి పార్టీ ద్వారా అయితే సాధ్యమవుతుందన్న ఆలోచనతో సభ్యులుగా చేరామన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు,జిల్లా కోశాధికారి తిమ్మయ్య,ద్వారకనాథ్ రెడ్డి,కృష్ణ మూర్తి,డాక్టర్ గొల్లపూడి తిరుపతి రావు,ప్రొఫెసర్ శ్రీనివాసులు,జిల్లా ఆర్గనైజర్ కృష్ణ మూర్తి,జిల్లా మహిళా అధ్యక్షురాలు శకుంతలమ్మ,జిల్లా జాయింట్ సెక్రటరీ జగన్ మోహన్,విశ్రాంత అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ధనలక్ష్మి,సరస్వతమ్మ,సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యదర్శి కరుణాకర్,కోశాధికారి ఉస్మాన్ సాహెబ్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌ని కలిసిన జనసేన నాయకులు



ఓబులవారిపల్లి, మేజర్ న్యూస్ రైల్వేకోడూరు ఓబుల వారిపల్లి (మం) ముక్కా వారి పల్లిలో ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు నియోజకవర్గ శాసన సభ్యులు ఆరవ శ్రీధర్‌ని రైల్వే కోడూరు జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యకర్తలకు భరోసాగా నిలవాలని, త్వరలో నియోజకవర్గ స్థాయి కమిటీలు కూడా వేసి జనసేన పార్టీ విజయానికి కారకులైన కార్యకర్తలను నాయకులను గుర్తించి వారికి సముచిత స్థానం కల్పించాలని, రానున్న లోకల్ బాడీ ఎన్నికలకు సంబంధించి జనసేన పార్టీ నాయకులను కార్యకర్తలను సంసిద్ధం చేయాలని కోరడం జరిగింది. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ మీరు చెప్పిన ప్రతి ఒక్క విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి మీకు సముచిత స్థానం కల్పిస్తానని, నేను ఎవరిని మర్చిపోలేదని ఇది మన పార్టీ మనము కలిసిమెలిసి ప్రజలకు సేవ చేయాలని ఆయన ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో జనసేన పార్టీ నాయకులు యానాదయ్య, ఉత్తరాది శివకుమార్, జనసేన పార్టీ లీగల్ సెల్ నాయకులు నాగభూషణం, మర్రి రెడ్డయ్య,ముత్యాల కిషోర్, ప్రసాద్, దాసరి వీరేంద్ర, గుర్రంకొండ వంశీ, ఆరి సురేష్, బాలిశెట్టి వెంకటేష్, జనసేన పార్టీ దళిత నాయకులు నగిరిపాటి మహేష్ పాల్గొన్నారు.

# మామిడి పంటకు వాతావరణ ఆధారిత పంటల బీమా



రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్ అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ అనే కేంద్రప్రభుత్వ సంస్థ రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల సహకారంతో కాలానుగుణంగా వాతావరణంలో వచ్చే ప్రతికూల మార్పులతో పంట నష్టం వలన కలిగే ఆర్థిక నష్టాల నుండి రైతులను ఆదు కొనుటకు మామిడి పంటను రబీ (2024-25) కాలానికి గాను పునర్వ్యవస్థీకరించబడిన వాతావరణ ఆధారిత పంటల భీమా పథకం కింద చేర్చడం జరిగిందని ఓబులవారిపల్లి మండల ఉద్యాన శాఖ అధికారి ఎం. భాస్కర్ తెలియజేశారు. గ్రామ సచివాలయంలో పనిచేస్తునటువంటి ఉద్యాన మరియు వ్యవసాయ సహాయకులు సహకారంతో మామిడి పంట ఇన్సూరెన్స్ గురించి మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాల ద్వారా మామిడి రైతులకు తెలియజేయడంతో పాటు, ఈ అవకాశాన్ని మామిడి రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. మామిడి పంటకు సంబంధించి పునర్వ్యవస్థీకరించబడిన వాతావరణ ఆధారిత పంటల భీమా పథకం విధి విధానాలు ఈ విధంగా ఉన్నాయి. అన్నమయ్య జిల్లాలో మామిడి పంట ఎకరాకు భీమా మొత్తం రూ.45000, దీనికిగాను రైతులు ఎకరాకు ప్రీమియం రూ.2250 చెల్లించవలసి ఉంటుంది చివరి తేదీ మామిడి పంట బీమా నమోదు చేసుకోవడం కొరకు డిసెంబరు 31 వరకు అవకాశం ఉంది.

# వైద్య విద్యార్ది లక్ష్మి ప్రసన్నకు చేయూత నిచ్చిన తేజశ్వినీ చారిటబుల్ ట్రస్ట్



సిద్ధవటం మేజర్‌న్యూస్ సిద్దవటం మండలం మాధవరం-1 గ్రామంలో కడపకు చెందిన తేజశ్విని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వెంకటేశ్వరాపురం గ్రామంలోని యం.పి.యు.పి పాఠశాలలో మంగళవారం ఎం.బీ.బీ.యస్ మూడవ సంవత్సరం చదువుతున్న వెంకటేశ్వరాపురం గ్రామానికి చెందిన సామల లక్ష్మీ ప్రసన్న వరుసగా మూడవ ఏడాది విద్యలో మరింత రానించేందుకు తేజశ్విని చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో 25000 రూపాయలు స్కాలర్షిప్ గా పాఠశాల ఉపాద్యాయులు సుధాకర్, మనఊరికోసం స్వచ్ఛంద సేవా సంస్ద చైర్మన్ అవ్వారు రవిశంకర్ చేతుల మీదుగా విద్యార్దిని తల్లి సామల సుబ్బలక్ష్మమ్మ కు చెక్కును అందించడం జరిగింది. ఈ సందర్భంగా సుధాకర్, రవిశంకర్ మాట్లాడుతూ చదువులో మంచి మార్కులు సాధించి పేదరికంలో వున్న విద్యార్ధిని ,విద్యార్దులకు పై చదువులకు తేజశ్విని చారిటబుల్ ట్రస్ట్ వారు అన్ని విధాల సహాయం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరాపురం యం.పి.యు.పి పాఠశాల ఉపాద్యాయులు తిరుపతి కుమారి, నరసింహులు, క్రిష్ణయ్య, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

## సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ : సచివాలయ సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేయకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాయచోటి మండల పరిధిలోని కాటిమాయకుంట గ్రామ సచివాలయాన్ని మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు వివిధ సమస్యలపై సచివాలయానికి వస్తుంటారని, సచివాలయానికి వచ్చే సర్వీసులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ప్రజలకు జాప్యం లేకుండా ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించాలని అప్పుడే ప్రజలకు మనపై నమ్మకం కలుగుతుందన్నారు. సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ప్రజల నుంచి అందిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా నిర్ణీత సమయంలోగా పరిష్కరించా లన్నారు. ఈ సందర్భంగా మంత్రి సచివాలయాలకు వచ్చే అర్జీల గురించి అడిగి తెలుసుకున్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు




రామాపురంమేజర్ న్యూస్ : భూ సమస్యలను త్వరితగతిన పరిష్క రించడానికి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేయడం ముఖ్య ఉద్దేశ మని రామాపురం తాసిల్దార్ రామాంజ నేయులు అన్నారు. మండ లం లోని సరస్వతి పల్లి.గువ్వల చెరువు. సచివాలయంలో మంగళవారం జరిగిన రెవెన్యూ సదసుకు ఆయన హాజరై మాట్లాడుతూ భూ సమస్యలు ఉన్నవారు ఫిర్యాదు చేస్తే వెంటనే వీఆర్వో ద్వారా వాటిని పరిష్కరిస్తామని అన్నారు. గ్రామాల్లోని భూ సమస్యలను పరిష్కారానికి చొరవ తీసుకుంటామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ మనీ. ఆర్ఐ సమ్మత్ ఖాన్. రెడ్డి.సర్పంచ్ మున్నీర్ భాష విఆర్ఓ సుబ్బారెడ్డి.టిడిపి నాయకులు రాజంపేట టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షులు గడికోట భాస్కర్ రెడ్డి.గడికోట అనంత పద్మనాభ రెడ్డి అన్నయ్య. ఐటి డి పిబాబు. అజామ్ హరిప్రసాద్ శివయ్య ఈశ్వరయ్య నాయకులు కార్యకర్తలు రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# శెట్టిపల్లె జడ్పీ హైస్కూల్‌కు ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



సంబేపల్లి, మేజర్ న్యూస్ : రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మడ్డిపల్లి రాంప్రసాద్ రెడ్డి మంగళవారం శెట్టి పల్లెలో రెవెన్యూ సదస్సుల సందర్భంగా శెట్టిపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్‌ను మంత్రి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా శెట్టిపల్లె జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు తమ పాఠశాలకు ప్రహరీ కూడా నిర్మించాలని మంత్రికి వినతిపత్రం సమర్పించారు. దీంతో మంత్రి వెంటనే స్పందించి ప్రహరీ గోడ నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు మంచి విద్యనందించి వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం మీపై ఉందన్నారు. ఉపాధ్యాయులకు ఎటువంటి సమస్యలున్న తమ దృష్టికి తెచ్చి పరిష్కరించు కోవచ్చునని మంత్రి తెలిపారు.

# అంగన్వాడీలో స్పెషల్ ఆధార్ క్యాంప్



పుల్లంపేట,మేజర్ న్యూస్ పుల్లంపేట మండలం పుల్లంపేట గ్రామపంచాయతీ లోని అంగన్వాడి స్కూల్ 2 నందు స్పెషల్ ఆధార క్యాంపును ఏర్పాటు చేసారు. మండల పరిషత్ కార్యాల ఏవో శ్రీధర్ రెడ్డి , విస్తరణాధికారి కే ముత్తయ్య ఈ క్యాంపు ని సందర్శించి ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో జరిగే ఆధార్ క్యాంపులను ప్రతి చిన్నారి సద్వినియోగపర్చుకోవాలని వారు సూచించారు.

# జిల్లా ఆర్థిక ప్రగతికి బ్యాంకర్ల సహకారం అవసరం

(మొదటి పేజీ తరువాయి)

సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసి.. జిల్లా ఆర్థిక అభివృద్ధిలో మహిళా సంఘాలను భాగస్వామ్యం చేయాలన్నారు. జిల్లాలో పేదరిక నిర్మూలన, మహిళా అభివృద్ధి, సాధికారిత... పొదుపు సంఘాల బలోపేతంలోనే సాధ్యం అవుతుందన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశానుసారం వికసిత భారత్ లక్ష్య సాధనలో భాగంగా.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వర్ణ ఆంధ్రప్రదేశ్ -2047 దిశగా వైఎస్ఆర్ జిల్లాను కూడా ముందుకు నడిపించాలన్నారు. అందుకుగాను.. "వైఎస్ఆర్ విజన్ యాక్షన్ ప్లాన్ 2024-29" ప్రకారం జిల్లాను ఆర్థికంగా అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. అన్ని రంగాల అభివృద్ధికి అపారమైన వనరులు ఉన్న ఆకాంక్ష జిల్లాను రాష్ట్ర, దేశ అభివృద్ధితో పాటు.. గ్లోబల్ ఎకానమీలో కీలక స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. దేశ ఆర్థిక అభివృద్ధికి ప్రధాన మూలాలు గ్రామ సీమలే అని.. అత్యంత సమర్థవంతమైన ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తున్న స్వయం సహాయక సంఘాలే అందుకు ప్రత్యక్ష నిదర్శనం అన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి ఎస్.హెచ్.జీ. నుండి కనీసం ఒక్క మహిళా కుటుంబం ఒక పారిశ్రామికవేత్తగా ఎదగాలని ఆకాంక్షించారు. అందుకోసం... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తున్నాయన్నారు. ఈ విషయంలో డిఆర్డీఏ, మెప్మా శాఖల అధికారులు స్వయం సహాయక సంఘాల్లో ఆసక్తిని, బిజినెస్ స్కిల్స్ ను అభివృద్ధి చేయాలన్నారు. అందుకోసం బ్యాంకర్లు పొదుపు సంఘాల మహిళలకు రుణాలు అందించి.. ఆర్థిక చేయుతనివ్వాలన్నారు. ఆ దిశగా జిల్లాను ఆకాంక్ష జిల్లా లక్ష్య సాధనలో బ్యాంకర్లు భాగస్వామ్యం కావాలన్నారు. ప్రతి మండలం నుండి చురుకుగా ఉన్న స్వయం సహాయక గ్రూపులను గుర్తించి.. వారిని ఈ కామర్స్ బిజినెస్ లోకి అడుగులు వేసేందుకు ప్రోత్సహించాలన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళను గ్లోబల్ బిజినెస్ ఉమెన్స్ గా ప్రోత్సహించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల కోసం అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని.. అందుకు సంబంధించి అన్ని రకాల బ్యాంకు శాఖలు ఆయా పట్టణ, గ్రామీణ పరిధిలో రుణ పథకాలకు అర్హత పొందిన లబ్దిదారులకు పెండింగ్ లేకుండా రుణాలు అందించాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో నాబార్డ్ ఏజిఎం విజయ విహారి, రీజర్వ్ బ్యాంక్ ఎల్డిఓ నవీన్ కుమార్, కెనరా బ్యాంకు ఏజిఎం మురళి మోహన్, ఎస్బిఐ ఎజిఎం వాణీ కిషోర్ కుమార్ రెడ్డి, యూబీఐ ఎజిఎం లక్ష్మీ తులసి, ఏపీజిబి ఎజిఎం శ్రీనివాస ప్రసాద్, కెడిసిసి సీఈఓ రాజమ్మ, డిఆర్డీఏ, మెప్మా పిడీలు ఆనంద్ నాయక్, సురేష్ రెడ్డి, వ్యవసాయశాఖ జిల్లా అధికారి నాగేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డా. శారదమ్మ, పరిశ్రమల శాఖ జీఎం చాంద్ బాషా, వసాయ అనుబంధశాఖల అధికారులు, డిక్కి కో.ఆర్డినేటర్ శివశంకర్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ షర్మిలా రెడ్డి జన్మదిన వేడుకలు

నగర అధ్యక్షుడు టికే అఫ్జల్ ఖాన్



కడప కల్చరల్, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ ఏపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని నగరంలో డివిజన్ల వారిగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం 25 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అబిద్ ఆధ్వర్యంలో ఓల్డ్ రిమ్స్ లోని అల్ సిఫా వికలాంగుల పాఠశాల నందు పండ్లు, ఫలహారాలు ,కేకులు పంపిణీ చేశారు ఇందులో ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సిటీ ప్రెసిడెంట్ అఫ్జల్ ఖాన్ పాల్గొన్నారు నగరంలో ని7,31,41,23, 43,40,44,23,25,39,36,33. కాంగ్రెస్ పార్టీ డివిజన్ ఇన్చార్జిలో పలు సేవా కార్యక్రమాలు అఫ్జల్ ఖాన్ ప్రారంభించారుఇందులో కడప అసెంబ్లీ కోఆర్డి నేటర్ జకరయ్య , ఏపీసిసి ప్రధాన కార్యదర్శి మహ్మద్ అలీఖాన్ 41వ డివిజన్ ఇంచార్జ్ అమిద్, 40 డివిజన్ ఇంచార్జ్ జహెూర్ 31వ డివిజన్ ఇంచార్జ్ రహమతుల్లా ఖాన్ , 7 డివిజన్ ఇంచార్జ్ కమల్ 23 వ డివిజన్ ఆబిద్ ఖాన్ 43 వ డివిజన్ దినకర్ రెడ్డి 23 వ డివిజన్ మున్నా 25వ డివిజన్ 39 వ డివిజన్ చాన్ భాష 33వ డివిజన్ జబ్బర్ 36వ డివిజన్ బాబ్జి 37వ డివిజన్ నాసిర్ , 40 డివిజన్ రహమతుల్లాహ్ ఖాన్, 39 వ డివిజన్ చాన్ భాష, 33 వ డివిజన్ జబ్బర్, మహిళా కాంగ్రెస్ నాయ కులు సమలమ్మ , సంధ్య, కాంగ్రెస్ నాయ కులు ప్రసాద్ , కులయప్ప , 30 డివిజన్ ఇంచార్జ్ ఆసిఫ్ ఖాన్ ఇతరులు పాల్గొన్నారు.

## డిసి కమిటీ అధ్యక్షుడుగా తాడిగొట్ల వెంకటసుబ్బారెడ్డి (బుజన్న)



చెన్నూరు, మేజర్‌న్యూస్ : నీటి సంఘం పంపిణిదారు కమిటీ (డిసి కమిటీ) అధ్యక్షునిగా తాడిగొట్ల వెంకటసుబ్బారెడ్డి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా మంగళవారం సాగు నీటి సంఘం కార్యాలయంలో నీటి సంఘం డిసి కమిటీ అధ్యక్షునిగా తాడిగొట్ల వెంకటసుబ్బారెడ్డి ( బుజ్జన్న) ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు రైతులకు మేలు చేసేందుకు డిసి అధ్యక్షుడిగా నా మీద నమ్మకం ఉంచి నన్ను డిసి ఎన్నికకు ప్రతిపాదించిన పుత్తా నరసింహారెడ్డికి, కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు.సకాలంలో రైతులందరికీ ప్రతి ఎకరాకు సాగు నీరు అందించడానికి గట్టిగా కృషి చేస్తానని తెలిపారు.రైతులకు సాగు నీటి సమస్యలు రాకుండా చూస్తానన్నారు. అలాగే నా నియామకానికి సహకరించిన మండల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వెంకట సుబ్బారెడ్డికి టీడీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



## సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ



వేంపల్లి, మేజర్‌న్యూస్: మండల పరిషత్ అభివృద్ధి అధికారి కులాయమ్మ అధ్యక్షతన గ్రామ సర్పంచులకు, గ్రామపంచాయతీ కార్యదర్శులకు మరియు సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి అబ్జర్వర్ భార్గవి ముఖ్యఅతిథిగా విచ్చేసి వారికి పలు సూచనలు చేశారు. గ్రామాలకు కావలసిన మౌలిక వసతులు గురించి అలాగే బాల్యవివాహాలు అరికట్టే విధానం పరిశుభ్రతను పాటించే విధానం పై వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగలక్ష్మి, పంచాయతి రాజ్ ఏ ఈ శీను, వెలుగు అధికారులు పాల్గొని వారికి శిక్షణ ఇచ్చారు.

## రెవిన్యూ సదస్సులు ప్రజల భూ సమస్యలు పరిష్కారం కోసమే ఎమ్మార్వో రమకుమారి




చాపాడు, మేజర్‌న్యూస్ : భూసమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని మండల రెవిన్యూ అధికారి రమాకుమారి పేర్కొన్నారు. మంగళవారం సోమాపురం గ్రామ సచివాలయంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు,ప్రజలు సమస్యలను వినతి పత్రం ద్వారా ఆమెకు తెలియజేశారు.అనంతరం ఎమ్మార్వో రమాకుమారి మాట్లాడుతూ ఏవైనా భూసమస్యలుంటే రైతులు, ప్రజలు సహకరించి రెవిన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. అనంతరము రైతుల నుంచి భూసమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కృష్ణారెడ్డి, ఆర్ ఐ రవిశంకర్ రెడ్డి,డిటి నారాయణస్వామి, ఆర్ఐ చంద్రశేఖర్ రెడ్డి విఆర్ఓ సుబ్బన్న సోమాపురం సర్పంచ్ యర్రగుడి శ్రీనివాసులరెడ్డి, రైతులు పాల్గొన్నారు,

## సుస్థిర అభివృద్ధి, పేదరిక నిర్మూలన మీద అవగాహన సదస్సు



వేముల మేజర్ న్యూస్: వేములలో ఉన్నటువంటి వేముల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వేముల ఎంపిడిఓ మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సుస్థిర అభివృద్ధి, పేదరిక నిర్మూలన మీద సర్పంచులు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బందికి శిక్షణ పొందిన మండల స్థాయి అధికారులు తో శిక్షణ కార్యక్రమం ను చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి సంస్థ నుండి కుమారి భార్గవి పరిశీలకులు గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేముల మండలం లోని అన్ని గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి ,పేదరిక నిర్మూలన చేపట్టాలి అని,2030 నాటికి ప్రపంచంలోని బహుముఖ రంగాలలో పేదరికాన్ని రూపు మాపడానికి, సమస్త విశ్వ శ్రేయోసమృద్ధి కోసం ఒక సమానమైన, న్యాయమైన, సురక్షితమైన ప్రపంచాన్ని రూపొందించడానికై తీసుకొన్న ఒక దృఢమైన, సార్వత్రిక ఒప్పందము. మన ప్రపంచమును రూపాంతరం చేయుటలో ఈ 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, 169 నిర్దేశిత లక్ష్యాలు ఒక భాగం. సుస్థిర అభివృద్ధి కొరకు 2030 ఎజెండాగా పెట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివారెడ్డి, యువోపిఆర్డి పద్మావతి సర్పంచ్‌లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పాలకొండు రాజశేఖర్ రెడ్డి ఆర్థిక సాయం

అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండలం కుంభగిరి పంచాయతీ పరిధిలోని ఎస్.వెంకటాపురం చెండువాయి కాలనీలో మంగళవారం కచ్చోటి గోపాలయ్య కుమారుడు కచోటి గోపాల్ 26 అనారోగ్యానికి గురై కడపలోని హాస్పిటల్‌లో చికిత్స తీసుకొని ఇంటికి వచ్చి మంచం పై పడుకున్న కొద్ది సమయానికే చనిపోయాడని కుటుంబ సభ్యులు తెలిపారు విషయం తెలుసుకున్న స్థానిక టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి అంత్యక్రియల కోసం రూ.5000లను ఆర్థిక సాయం చేశారు ఈ సందర్భంగా పాలకొండు రాజశేఖర్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులతో చరవాణిలో పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటానని బాధిత కుటుంబానికి మనో ధైర్యాన్నిచ్చారు రాజశేఖర్ రెడ్డి టిడిపి నాయకుడు రొండా రఘురామ్ రెడ్డి ద్వారా మృతునికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకి ఆర్థిక సాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో మాచుపల్లి పరశురాముడు, పందికాయల రాజేష్, కొండూరు వేణుగోపాల్, కోటపాటి పెంచలయ్య, ఉప్పుటూరు దేవరాజు తదితరులు పాల్గొని మృతునికి నివాళులర్పించారు.

# వృద్ధాశ్రయంలో వైయస్ షర్మిల 51 వ జన్మదిన వేడుకలు

**వైయస్సార్ ఆశయాలను నెరవేర్చేది వైఎస్ షర్మిలానే**
**రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే షర్మిల లక్ష్యం**
**కేక్ కట్ చేసిన పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ అధ్యక్షుడు**



లింగాల, మేజర్‌న్యూస్ : పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం ఇప్పట్ల గ్రామ సమీపంలో ఉన్న లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో వైఎస్ షర్మిల 51 వ జన్మదిన వేడుకలను పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి, పులివెందుల మండల అధ్యక్షుడు అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ షర్మిల జన్మదిన కేకును వృద్ధాశ్రమంలో వృద్ధుల మధ్యకి కట్ చేసి వారికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను నెరవేర్చే నాయకురాలు వైఎస్ షర్మిల అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలన్నదే దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి లక్ష్మన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసేందుకు ఆయన బాటలోనే వైఎస్ షర్మిల నడుస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యం వైయస్ షర్మిల తోనే సాధ్యమన్నారు. అనంతం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లింగాల మండల అధ్యక్షుడు శివశంకర్ రెడ్డి, తొండూరు మండల అధ్యక్షుడు వినోద్ కుమార్ రెడ్డి, సాయి, విజయ్, శ్యామ్, శివ, తదితరులు పాల్గొన్నారు.



# మా భూములను మాకు తిరిగి ఇప్పిచండి



వేంపల్లె, మేజర్‌న్యూస్ :పాములూరు పంచాయతీ పరిధిలో ఉన్న మా భూములను రిటైర్డ్ విఆర్ఓ చిన్న నాగసుబ్బారెడ్డి దొంగ డాక్యుమెంట్లుతో ఎక్కించుకున్నాడని తిరిగి మా భూములను మాకు తిరిగి ఇప్పించాలని కత్తులూరు, నందిపల్లి గ్రామానికి చెందిన రైతులు కోరారు. మంగళవారం మండలంలోని పాములూరు గ్రామ సచివాలయంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ నేపథ్యంలో తాహసిల్దారు హరినాథ్ రెడ్డికి నందిపల్లె, కత్తులూరు గ్రామానికి చెందిన కోడూరు రామలింగారెడ్డి, మల్లంగి బయాపు రెడ్డి, యాతం గంగిరెడ్డిలతో పాటు పలువురు రైతులు కలిసి రిటైర్డ్ విఆర్ఓ చిన్న నాగసుబ్బారెడ్డిపై పిర్యాదు చేశారు. వినతిపత్రం అందజేశారు. నంది పల్లె, కత్తులూరు గ్రామాల్లోని రైతులకు పాములూరు పోలంలో పట్టా భూములు ఉన్నట్లు చెప్పారు. సర్వే నెంబరు 167/1లో 0.47 సెంట్ల భూమిని రిటైర్డ్ విఆర్ఓ నాగసుబ్బారెడ్డి ఆన్ లైన్ చేసుకొన్నట్లు చెప్పారు. 10 సంవత్సరాలు నుండి ప్రభుత్వం నుండి రావాల్సిన పథకాలు రావడం లేదన్నారు. పూర్వం మా పెద్దలు సంపాదించిన భూములు పాములూరు పోలం లో ఉన్నట్లు చెప్పారు. తమ అనుభవంలో ఉన్న భూములను దొంగ డాక్యు మెంట్లుతో ఎక్కించుకోవడం జరిగిందని కాబట్టి ఆన్ లైన్ లో తొలగించి తమ పేర్లతో ఆన్ లైన్ లో ఎక్కించాలని కోరారు. అలాగే తమ భూమికి చెందిన 2007 వరకు అడంగల్ వచ్చిందని తర్వాత 2007 అడంగల్ రావడం లేదని పాములూరుకు చెందిన దేవి రెడ్డి శివశంకర్ రెడ్డి తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. సర్వే నెంబర్ 80/8 లో 30 సెంట్లు, 86/4 లో 29 సెంట్లు భూమి అయ్యవారిపల్లి చెందిన రామసుబ్బమ్మ పేరుతో అడంగల్ వస్తున్నట్లు శంకర్ రెడ్డి తెలిపారు. అనంతరం పలువురు రైతులు భూములకు చెందిన సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తాహసిల్దారు హరి నాథ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రైతులు సమ స్యలు పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. దొంగ డాక్యుమెంట్లుతో ఇతర భూములను ఎక్కించుకొన్న రిటైర్డ్ విఆర్ఓ చిన్న నాగసుబ్బారెడ్డిని కూడ పిలిపించి ఆయన వద్ద ఉన్న రికార్డులను పరిశీలించి నిజమైన రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దొంగ డాక్యుమెంట్లుతో భూములు రిజిస్ట్రే షన్ చేయిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగు తుందని చెప్పారు. ఈ రెవెన్యూ సదస్సులో మండల సర్వేయర్ గంగయ్య, ఆర్ ఐ లోకేష్ తో పాటు విఆర్ఓలు, రైతులు పాల్గొన్నారు.

# అక్రమంగా పెట్టిన బంకును తొలగించడంలో మీనమేశాలెందుకు...!

(మొదటి పేజీ తరువాయి)

దారు ఐం అన్నారు. పాఠశాల ముఖ ద్వారం సమీపంలో ప్రధాన రహదారి హైవే కావడంతో భారీ వాహనాలు నిత్యం తిరుగుతుండడం వల్ల విద్యార్థుల విరామం సమయంలో తినుబండ రాలు కొనుగోలు చేసేందుకు బంకు వద్దకు వెళ్లి న విద్యార్థులు తెలిసి తెలియక రోడ్ల వెంబడి పరిగెత్తడం వల్ల ఆ రోడ్డున ప్రయాణించే వాహనాల వల్ల ప్రమాదం వాటిల్లుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ విజయమ్మకు సమన్వయకర్త రితీష్ రెడ్డికివిద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థులు పడుతున్న ఇబ్బందుల గురించి తెలపగా వెంటనే స్పందిస్తూ బద్వేల్ మున్సిపల్ అధికారికి ఆ ప్రదేశాన్ని పరిశీలించి పాఠశాల స్థలంలో అక్రమంగా పెట్టి ఉన్న ఎడల బంకును వెంటనే తొలగించి విద్యార్థులు ఇబ్బందులకు గురికాకుండా తగు చర్యలు చేపట్టాలని ఆదేశించిన మునిసిపల్ అధికారి చర్యలు చేపట్టేందుకు పట్టి పట్టనట్లు వ్యవహరించడం పట్లదేనికి నిదర్శనమని విమర్శిస్తున్నారు . మున్సిపల్ కమిషనర్ కి మున్సిపల్ చైర్మను బంధువుకావడంతో బంకును తొలగించకుండా ఆదేశాల ఇచ్చారు ఏమో గాని దీనికి తోడు పాఠశాల ఆవరణంలో అక్రమంగా బంకును ఏర్పాటు చేసిన వ్యక్తి మున్సిపల్ చైర్మన్ ముఖ్య అనుచరుడుకావడం పట్ల బంకును తొలగిం చేందుకు మున్సిపల్ చైర్మన్ చర్యలు చేపట్టడం లేదని బహిరంగంగా విమర్శిస్తున్నారు. విద్యార్థు లకు పొరపాటున ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ విషయంపై గత మున్సిపాలిటీ సమావేశంలో అక్రమంగా బంకును ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని వెంట నే తొలగించాలని టిడిపి ఫ్లోర్ లీడర్ మితికా యాల సునీత నిరసన వ్యక్తం చేసినప్పటికీ మున్సిపల్ చైర్మన్ కలగజేసుకొని మీరు చెప్పింది రాసుకున్న



ప్రజా సమస్యల పరిష్కార వేదిక - రశీదు

| | |
|---|---|
| తేది | : 09-12-2024 నెం. H6/20/2024 |
| అర్జీదారు పేరు | : D. Ravi chandra |
| ఫోన్ నెంబర్ | : 9704117943 |
| విషయము | : M.P.P. UP [illegible] shop [illegible] |
| ఎవరికి పంపినది | : |
| పరిష్కార కాలపరిమితి | : మీ సమస్యను మీ కంప్యూటర్ రశీదులో తెలుపబడిన సమయ నిబంధనల మేర పరిష్కరించబడును. |

అవసరమైతే చూస్తాంలేని రీతిలో ఆ అంశాన్ని పక్కదోవ పట్టించారని పలువురుపేర్కొ న్నారు. ఈ విషయంపై పలుమార్లు విన్నవించు కున్న మున్సిపల్ కమిషనర్ తొలగించేందుకు స్పందించకపోవడంతో అక్రమ పెట్టిన బంకు తొలగించేలా చర్యలు తీసుకోవాలని కడప స్పందన కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు తరపున మాజీ మున్సిపల్ కౌన్సిలర్ దిరుసవంచ రవిచంద్ర జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు ఇప్పటికైనా మునిసిపల్ కమిషనర్ విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అక్రమ నిర్మాణాన్ని తొలగిస్తారో లేదో వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మున్సి పాలిటీ పరిధిలో ప్రభుత్వ స్థలాలలో అక్రమ కట్టడాలు నిర్మించి ఉంటే స్వచ్ఛందంగా తొలగిం చాలని లేనిపక్షంలో మున్సిపల్ అధికారులు ఎలాంటి నోటీసులు లేకుండా తొలగిస్తామని బహిరంగ చెబుతు న్నప్పటికీ విద్యార్థులు ఇబ్బందులు గురవు తున్నారని పాఠశాల స్థలంలో అక్రమంగా ఏర్పాటుచేసిన బంకును తొలగించా లని పలుమార్లు అధికారులు విన్నవించు కున్న పట్టించుకోక పోవడం అంటే మున్సిపల్ చైర్మన్ ముఖ్య అనుచరుడు అనే ఒక్క కారణంతో మున్సిపల్ సిబ్బంది తొలగించేందుకు ధైర్యం చేయలేక పోతున్నారని పలువురు విమర్శి స్తున్నారు.

# సైడు కాలువలు నిర్మించాలని ఎంపీడీవోకి వినతిపత్రం

**ఎస్పీఎఫ్ అధ్యక్షులు పైడిపల్లి కిషోర్**




తొండూరు, మేజర్‌న్యూస్ : తొండూరులోని ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో లోకేష్ కి వినతి పత్రాన్ని ఇస్తున్న ఎక్స్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ వివరాల్లోకి వెళితే తొండూరు గ్రామం ఎస్సీ కాలనీ నందు సైడు కాలువలు లేక కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు అని తరచుగా వర్షాలు సంభవించినప్పుడు ఇండ్లలోకి వర్షపు నీరు వస్తుందని అలాగే ఇంటిని ఇంటి సామాగ్రిని కడుగు సందర్భంలో ఒక ఇంటి నుండి మరొక ఇంటి దగ్గరికి నీరు వెళ్తుంది అని మహిళా మణులు తరచుగా గొడవ పడుతూ ఉన్నారని మాకు డ్రైనేజీ నీ ఏర్పాటు చేస్తే బాగుంటుందని మహిళా మణులు కోరుకుంటున్నారని గత ప్రభుత్వంలో కొద్ది వరకు నిధులు వచ్చినప్పటికీ కూడా అది కొరతగానే ఉందని ఈ ప్రభుత్వంలోనైనా ఎస్సీ కాలనీ వాసులకు కాలువలు వేసి వేయించి ప్రజల యొక్క అభిమానాన్ని పొందే విధంగా ముందుకు వెళ్లాలని ఎంపీడీవో ని కోరడమైనది ఆయన మాట్లాడుతూ పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తానని త్వరలో అక్కడికి వచ్చి పరిశీలిస్తానని ఎంపీడీవో లోకేష్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొండూరు మెకానిక్ భాష తదితరులు పాల్గొన్నారు.

# ఆయకట్టు రైతుల అభివృద్ధి లక్ష్యం : డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్లలఎన్నిక






రాజుపాళెం,మేజర్ న్యూస్: : కెసికెనాల్ ,మైలవరం కాలువల ఆయకట్టు రైతుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ లు ధని రెడ్డి రామచంద్రారెడ్డి, బూతురు వెంకట జయరామిరెడ్డిలు పేర్కొన్నారు మంగళవారం కెసి కెనాల్ ప్రొద్దుటూరు సెక్షన్ కార్యాలయంలో జరిగిన ఎన్నికల్లో డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ గా కొర్రపాడు గ్రామానికి చెందిన ధనిరెడ్డి రామచంద్రారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి డిప్యూటీ ఎస్ ఈ హరిబాబు ఎన్నికల ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు రాజుపాళెం మండల తహశిల్దార్ కార్యాలయంలో మైలవరం కాలువ డిస్ట్రిబ్యూటీ కమిటీ ఎన్నికను నిర్వహించారు ఈ ఎన్నికలో రాజుపాళెం గ్రామానికి చెందిన బూతురు వెంకట జయరామిరెడ్డి చైర్మన్ గాఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఆయనకు ఎన్నికల అధికారి జిఎన్ఎస్ ఈఈ రాము నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల ధ్రువీకరణ పత్రం అందజేశారు కెసికెనాల్, మైలవరం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ లు రాజుపాళెంమండలానికి చెందిన వారు కావడంతో మాజీ జెడ్పిటిసి సభ్యుడు తోట మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీలో సంబరాలు అంబరాన్ని అంటియి ఈ ఎన్నికకు సహకారం అందించిన ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి లకు డిస్టిబూటరీ కమిటీ చైర్మన్ లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# భూ అక్రమాలను నివారించేందుకే రెవిన్యూ సదస్సులు

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



సంబేపల్లి, మేజర్‌న్యూస్ : గతంలో జరిగిన భూ అక్రమాలను నివారించేందుకే రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందనిమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సంబేపల్లి మండలం శెట్టిపల్లెలో రెవిన్యూ సదస్సులు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎక్కడ జరగని విధంగా మన రాష్ట్రంలో భూ ఆక్రమణలు జరిగాయని వాటిని నివారించేందుకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇది రైతుల సంక్షేమం కోరే ప్రభు త్వమని రైతుల మెడకు ఉరితాడు బిగించే ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలలలోనే రద్దు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని పేదల భూములు ఆక్రమించుకున్న గుండాలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రధానంగా భూ అక్రమణలు, 22 భూముల అక్రమాలతో పాటు, పలు రెవెన్యూ సమస్యలపై ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి ఆన్లైన్ చేయడంతో పాటు నిర్ణీత గడువులోగా సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అధికారులు రెవెన్యూ సదస్సులను సీరియస్‌గా తీసుకుని భూ సమస్యల పరిష్కా రానికి చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందనే నమ్మకాన్ని ప్రజలకు కల్పించి సమస్యలు పరిష్కరించా లన్నారు. ఇకనుంచి భూ బాధితులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకో కుం డా రెవెన్యూ సదస్సులలో వచ్చే అర్జీలను వీలైనంతవరకు అక్కడి కక్కడే పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. రెవిన్యూ సదస్సుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రాబోయే రోజులలో జిల్లాలో శాశ్వత భూ సమ స్య ల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు సిబ్బంది తమ వంతు బాధ్యతగా పని చేయాలన్నారు. మంత్రి బాధితుల నుంచి అర్జీలు స్వీకరించారు.

# సరస్వతి పల్లెలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



రామాపురం మేజర్ న్యూస్: రాష్ట్ర రవాణా మరియు యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి. లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మండలంలోని సరస్వతి పల్లి గ్రామ సర్పంచ్ షేక్ మున్నీర్ భాష. చెన్నూరు అన్నయ్య. ఐటీడీపి చెన్నూరు బాబులు ఆధ్వర్యంలో మంగళవారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వా నికి వంద రూపాయలు చెల్లిస్తే ఏదైనా ఆ కుటుంబంలో ప్రమాదం సంభవిస్తే ఆ కుటుం బానికి ఐదు లక్షల రూపాయలు టిడిపి కార్యాలయం నుంచి పొంద వచ్చునన్నారు. పోలింగ్ బూతు నెంబర్ 53 సరస్వతిపల్లి పంచాయతీలో 600 మంది పైగా టిడిపి సభ్యత్వం నమోదు చేయడం చాలా సంతోషంగా ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కదిరప్ప నాయుడు జాఫర్ వల్లి. సుబ్బనారాయణ. సంజీవ. కేశవులు. ఆదినారాయణ. పెంచ లయ్య. పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్య శిబిరానికి మంచి స్పందన

## 100 మందికి పైగా వైద్య పరీక్షలు



రామాపురం మేజర్ న్యూస్:- మండలంలోని చిట్లూరు కస్పాలోని శివాలయం వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన తిరుపతి రమాదేవి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరంను గాలివీటి సురేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి వందమంది పైగా రోగులు హాజరయ్యి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కిడ్నీ ఎముకులు కీళ్ల దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పరీక్ష అనంతరం రోగులకు మందులు ఉచితంగా పంపిణీ చేశారు కార్యక్రమంలో మండల టిడిపి నాయకుడు దేవదర్శన్ రెడ్డి. రామకృష్ణ గౌడ్. సహదేవ రెడ్డి. విజిలెన్స్ మానిటింగ్ కమిటీ సభ్యుడు వెంకటరమణ. చిన్నప్ప లక్ష్మయ్య. రమేష్. వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయులతో డిప్యూటీ డివో సమీక్ష



రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్ రైల్వే కోడూరు పట్టణంలోని మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ 2 సుందర బాబు ఆధ్వర్యంలో ఉప విద్యాశాఖ అధికారి శివప్రకాశ్ రెడ్డి మండలంలోని ప్రధాన ఉపాధ్యాయులతో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్య సంబంధిత ముఖ్య అంశాలపై ఆయన ప్రధానోపాధ్యాయులు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల పనితీరు ఉపాధ్యాయుల పనితీరును ఆయన తెలుసుకున్నారు. విద్యార్థులలో నైపుణ్యత వెలికి తీసే విధంగా ప్రధానోపాధ్యాయులు పనిచేయాలని సూచించారు. ప్రతి పాఠశాలలో మౌలిక వసతులు విద్యార్థుల హాజరు పట్టిక మధ్యాహ్న భోజనము తదితర అంశాలపై సంబంధిత ఉపాధ్యాయులు చక్కటి విద్యా బోధనతో పనిచేయాలని సూచించారు. రానున్నది పరీక్షల సమయమని విద్యార్థులను ఉత్తీర్ణత శాతం పెంచే విధంగా కృషి చేయాలని ఆయన ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

# సుస్థిరాభివృద్ధి సాధనకు అందరూ కృషి చేయాలి: ఎంపీడీవో



వీరబల్లి, మేజర్ న్యూస్ సుస్థిరాభివృద్ధి సాధనకు అందరూ కృషి చేయాలని ఎంపీడీవో నూర్జహాన్ అన్నారు మంగళవారం మండల అధికారులు సచివా లయ సిబ్బంది కి సుస్థిరాభివృద్ధి పై రెండు రోజుల శిక్షణ కార్య క్రమం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్నిశాఖల ఉద్యోగులు సమ న్వయంతో గ్రామ అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలన్నారు. గ్రామ మరియు ప్రజల అవసరాలను గుర్తించి జిపిడిపిలో పొందుపరచా లన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లు పర్యావేక్షణ అధికారి అష్రఫ్, ఈఓపిఆర్డీ రామచంద్ర రెడ్డి,ఏపియం ఖాదర్ వలి, సీ.హెచ్.ఓ. సుధాకర్, ఆర్.డబ్ల్యు.ఎస్. ఏ.ఈ.ఖాదర్,ఐసీడీఎస్ సూపర్ వైజర్ సరస్వతమ్మ, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ పొదుపు భవిష్యత్ తరాలకు భరోసా : ఈ ఈ




రాజంపేట,మేజర్ న్యూస్ రాజంపేట డివిజన్ విద్యుత్ శాఖ ఈఈ ఎన్. రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ ఇంధనం పొదుపు వారోత్సవాల్లో భాగంగా మంగళవారం రాజంపేట విద్యుత్ డివిజన్ కార్యాలయం నుంచి పాత బస్టాం డు, మార్కెట్, మెయిన్ రోడ్డు మీదుగా కొత్త బస్టాండ్ వరకు వారి సిబ్బందితో కలిసి ర్యాలీని జరిపినారు. విద్యుత్ వాడకంలో పొదుపు చాలా అవసరమని, విద్యుత్ పొదుపు చేయడం వలన మన పర్యావరణాన్ని ఎంతగానో కాపాడవచ్చు అని మరియు భావితరాలకు విద్యుత్తును అందించవచ్చని, వినియోగం లేని చోట ఫ్యాన్, ఏసీలు గాని లైట్లు గాని స్విచ్ ఆఫ్ చేసి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ పొదుపు వారోత్సవాల్లో భాగంగా రాజంపేట డి ఈ ఈ ఎం. సురేంద్రనాథ్, ఏఈ లు చంద్రశేఖర్, ఈశ్వర్ రాజు,జె ఈ లు దస్తగిరి, ఈశ్వర్ రెడ్డి, కుమార్, సుమంత్, రవి, మరియు అకౌంట్స్ ఆఫీసర్ వారి సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# వైయస్ షర్మిల రెడ్డి జన్మదిన వేడుకలు



సుండుపల్లి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజుల భాస్కర అధ్వర్యంలో సుండుపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ సల్మాన్ డాక్టర్ సయ్యద్ అహ్మద్ అధ్యక్షతన సుండుపల్లి మండలంలో మేఘా రక్తదాన శిబిరం నిర్వహించి రక్త దాతలు - ప్రాణ సంరక్షకులు అను నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ శిబిరంలో సుండుపల్లి యువత పెద్ద ఎత్తున పాల్గొని రక్తం దానం చేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. దీపా బ్లడ్ బ్యాంక్ సొసైటిలి పర్య వేక్షణలో ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు 80 మంది యువకుల రక్తాన్ని సేకరించి భద్ర పరిచారు. కార్యాక్రమంలో రాజంపేట నియోజకవర్గం కో ఆర్డినేటర్ పూల భాస్కర్, రాజంపేట పట్టణ అధ్యక్షుడు షేక్ ఆదిల్, రాయచోటి పట్టణ అధ్యక్షుడు బాబా సర్దార్, మండల సీనియర్ నాయకులు సయ్యద్ మస్తాన్, జిల్లా లీగల్ అడ్వైజర్ తొట్లి వెంకటరమణ రెడ్డి, మహిళా నాయకురాలు నిఘర్ సుల్తాన్, సేవాదల్ ఆమీర్, నజీర్, రఫీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి అందివేత



ఒంటిమిట్ట మేజర్ న్యూస్ ఒంటిమిట్ట మండలం గంగ పేరూరు గ్రామానికి చెందిన బాధితురాలు గద్దె. భువనేశ్వరి రాజంపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి సహాయ నిధికి గత కొద్ది రోజులుగా దరఖాస్తు చేసుకోవడం జరిగింది. దరఖాస్తు చేసుకున్న అనంతరం 2,50, 454 రూపాయల మొత్తం బాధితురాలికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద కేటాయించడం జరిగింది. ఈ నేపథ్యంలో మంగళవారం రాజంపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ సుగవాసి. బాల సుబ్రహ్మణ్యం ఆ గ్రామానికి వచ్చి 2,50,454 / చెక్కు బాధిత కుటుం బానికి అందించాడు. ఈ సందర్భంగా ఆయన బాధిత కుటుంబంతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందుబాటులో ఉంటాడని తెలుగుదేశం ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వం ని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నదే ముఖ్యమంత్రి ఆశయమని అందుకోసం ఎప్పటికీ కృషి చేస్తూ ఉంటారన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి ఇన్చార్జ్ గజ్జల .నరసింహారెడ్డి, ఈశ్వరయ్య, కొత్తపల్లి .బొబ్బిలి రాయుడు, పాటూరు. గంగిరెడ్డి, కట్ట .యానాదయ్య, పత్తి .సుబ్బరాయుడు తదితరులు ఉన్నారు.

# జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన శ్రీ నలంద విద్యార్థులు



సిద్ధవటం మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో సోమవారం జరిగిన రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలలో శ్రీ నలంద పాఠశాల కు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లక్ష్మణ స్వామి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ (ఖురాష్) కుస్తీ పోటీలలో అండర్ 17 విభాగంలో పదో తరగతి కి చెందిన బాలుగారి శ్రీ శశాంక్, 9వ తరగతికి చెందిన షేక్ మొహమ్మద్ ఫాజిల్ అను ఇద్దరు విద్యార్థులు జాతియ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని వారు తెలిపారు. ఈ ఇరువురిని మండల విద్యాశాఖ అధికారిని ఆవుల అరుణ అభినందించారు. వారు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మీ తల్లిదండ్రులకు, మండలానికి, జిల్లా కు మంచి పేరు తేవాలని వారన్నారు. పాఠశాల కరస్పాండెంట్ బాలుగారి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఈ ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎంపిక రావడం అభినందనీయమన్నారు. ఈ జాతీయ స్థాయి పోటీలు జనవరి 2 వ తేదీ నుండి 6 తేదీ వరకు చతిస్గడ్ రాష్ట్రంలోని రాయిపూర్ లో జరిగే పోటీలలో వీరు పాల్గొంటున్నారని వారు తెలిపారు. జాతీయస్థాయి కి ఎన్నిక కావడం పై శిక్షణ ఇచ్చిన ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ వెంకటేష్‌లను ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అభినందించారు. అలాగే ఆ ఇరువురి విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారని వారు తెలిపారు

# అభివృద్ధికి అందరి తోడ్పడాలి ఎంపీడీవో రమణయ్య

యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: మండలంలో పనిచేస్తున్న ఉద్యోగస్తులు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని యర్రగుంట్ల ఎంపీడీవో వెంకట రమణయ్య అన్నారు. మంగళవారం యర్రగుంట్ల ఎంపీడీవో కార్యాలయంలో సమావేశ మందిరము నందు జిల్లా పరిషత్ ముఖ్య కార్యదర్శి ఓబులమ్మ మండల స్థాయి అధికారులు , సర్పంచులతోనూ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీటి సమృద్ధి గల గ్రామము, పరిశుభ్రమైన మరియు పచ్చని అయినా స్వయం సమృద్ధి తో మౌలిక సదుపాయాలు గల గ్రామము సామాజిక న్యాయము మరియు సామాజికంగా భద్రత కలిగిన గ్రామము సుపరి పాలన కలిగిన గ్రామము మహిళా స్నేహపూర్వక గ్రామము ఆరోగ్య వంతమైన గ్రామము బాలహిత పంచాయతీలో తదితర వాటిపై ప్రతి ఒక్క అధికారి పూర్తిస్థాయిలో అవగాహన కలిగి పని చేయవలెనని ఆయన సూచించారు. ముఖ్యంగా రానున్న వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పరిశుభ్రత పాటించాలని ముఖ్యంగా క్రిమి కీటకాలు ప్రబల కుండా గ్రామపంచాయతీ కార్యదర్శులు పనిచేయాలని




సూచించారు బాల్య వివాహాలను అరికట్టడం పచ్చదనాన్ని పెంపొందించడం తదితర వాటిపై అధికారులు స్వేచ్ఛగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో , పంచాయతీ సెక్రెటరీలు, సర్పంచులు తోపాటు సలువురు సచివాలయ సిబ్బంది ఆరోగ్య శాఖకు సంబంధించిన సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ శిబిరం

మైలవరం,మేజర్‌న్యూస్ :మండల పరిషత్ కార్యాలయం నందు ఈరోజు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ శిబిరం నిర్వహించబడినది సుబ్రహ్మణ్యం డివిజనల్ అభివృద్ధి అధికారి వారు మాట్లాడుతూ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను ఉద్యమ స్ఫూర్తితో సాధించాలి. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను ఉద్యమ స్ఫూర్తితో సాధించాలి భారతదేశము ప్రపంచ దేశాలతో పోటీపడి అభివృద్ధి సాధిస్తున్నప్పటికీ యస్డిజి నందు 9థీమ్స్ లో మన దేశము బాగా వెనుకబడి ఉండుట చాలా బాధాకరం అందులో ప్రాధాన్యత అంశాలైన అక్షరాస్యత ఆరోగ్యం పేదరికం పౌష్టికాహారము స్వచ్ఛమైన తాగునీరు గ్రామీణ పారిశుద్ధ్యము మౌలిక సదుపాయాల కల్పన మొదలు అంశాల్లో బాగా వెనుకబడినందున 2019 నుండి ఇప్పటివరకు శ్రీకాళహస్తి బాపట్ల కడప ప్రదేశాల్లో శిక్షణ ఇచ్చి చైతన్య పరచడమైనది ఈరోజు మైలవరం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో రెండో విడత శిక్షణ కార్యక్రమం మండలంలోని మండల స్థాయి అధికారులకు సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇచ్చి 2030 నాటికి కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అధిగమించేందుకు ప్రతి పంచాయతీ నందు గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు




తయారు చేసుకుని అన్ని అంశాలను క్రోడీకరించి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించి భారత దేశ ఖ్యాతిని ప్రపంచం దృష్టికి ఉన్నత స్థానంలో నిలవాలని తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో సి సుబ్రహ్మణ్యం డివిజనల్ అభివృద్ధి అధికారి రామ్ చంద్ర రెడ్డి ఎంపీడీవో చిట్టిబాబు ఎంఈఓ ఏపిఎం ఐసిడిఎస్ వైద్య సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# ఉల్లి ధరలతో సామాన్యులకు షాక్



రైల్వేకోడూరు(రూరల్) మేజర్ న్యూస్ రాష్ట్రంలో సామాన్యులకు మరో షాక్ తగలనుంది. కిలో ఉల్లి ధరలతో మరో వారం పది రోజుల్లో 100 రూపాయలకు చేరే అవకాశం ఉందని వ్యాపారస్తులు చెబుతున్నారు. గత వారం రోజుల క్రితం కిలోకు 30 నుంచి 40 రూపాయలు ఉండగా ప్రస్తుతం 80 నుండి 90 పైన పలుకుతున్న విని రైల్వే కోడూరు నందు స్థానికులు చెబుతున్నారు. ఉమ్మడి రాష్ట్రాలలో సాగు తగ్గడం వల్ల, మార్కెట్ ల్లోకి సరిపడా ఉల్లిగడ్డలు రావడం లేదని వ్యాపారస్తులు ఆవేదన చెందుతున్నారు. రానున్న నెలల్లో రెండు మూడు నెలలు ఇదే పరిస్థితిలో ఉంటాదేమోనని బాధపడుతూ,దీని వల్ల వ్యాపారస్తులు నిరాశకు గురౌతున్నారు. అదే విధంగా సామాన్య ప్రజలకు కూడా ధరలు అందుబాటులో లేక, డబ్బులు ఎక్కువగా పెట్టి ఉల్లిపాయలు కొనలేకుండారని పేద ప్రజలు ఆవేదనకు గురిచేస్తోంది. దీనిపై సంబంధిత అధికారులు చొరవ తీసుకుని నియంత్రణ మార్గం చేపట్టాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఎస్టి కాలనీ సందర్శించిన ఐసిడిఎస్ అధికారులు



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం తిమ్మాయిపాలెం పంచాయతీ ఇందిరమ్మ ఎస్టీ కాలనీనీ ఐసిడిఎస్ అధికారులు సందర్శించి అక్కడ ఉన్న సమాచార అంతటినీ సేకరించి ఉన్నతాధికారులకు నివేదిక రూపంలో పంపించడం జరుగుతుంది సమస్యపై ఐసిడిఎస్ అధికారులు స్పందిస్తున్న తీరు మండల వ్యాప్తంగా ప్రశంసలు వ్యక్తం అవుతున్నాయి ఎన్ని కుటుంబాల వారు అక్కడ నివసిస్తున్నారు ఎంతమంది పిల్లలు ఐసిడిఎస్ అంగన్వాడీలో చేరే దానికి అవకాశం ఉంది గర్భవతులు మరియు బాలింతలు సంబంధిత పూర్తి వివరాలను సేకరించడం జరిగింది పూర్తి నివేదికను తయారుచేసి ఐసిడిఎస్ జిల్లాస్థాయి ఉన్నతాధికారులకు పంపిస్తామని అక్కడి నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే తక్షణమే చర్యలు తీసుకుంటామని వారు తెలియజేస్తున్నారు ఇందిరమ్మ ఎస్టి కాలనీవాసులు తమ పిల్లలకు వీలైనంత త్వరగా అంగన్వాడీ సేవలు పూర్తిస్థాయిలో అందాలని వచ్చిన అధికారులకు విజ్ఞప్తి చేస్తూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు

యక్ తెలిపారు.
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
గత 18 సంవత్సరాలుగా దిగ్విజయంగా నడుపబడుతున్న నేటి దినపత్రిక సూర్యకు
విలేకరులు కావలెను.
కడప జిల్లా : కడప, వ్యవసాయం, ప్రొద్దుటూరు రూరల్, అర్బన్, ప్రొద్దుటూరు క్రైం, జమ్మలమడుగు, అర్బన్, దువ్వూరు, వి.ఎన్.పల్లి, కొండాపురం, మైలవరం, పెద్దముడియం.
సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468

# ఘనంగా వైయస్ షర్మిల జన్మదిన వేడుకలు



రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్ రైల్వేకోడూరు నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్ షర్మిల రెడ్డి జన్మదిన శుభసందర్భముగా రైల్వే కోడూరు నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. తరువాత నియోజకవర్గ ఇన్చార్జి గోసాల దేవి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు నల్ల కదిరిగాళ్ళ శాంతయ్య ఆధ్వర్యంలో రైల్వే కోడూర్ నియోజకవర్గ ఓబులవారిపల్లి మండలం ఎస్టి కాలనీలో పేదలకు పళ్ళు బ్రెడ్లు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పుల్లంపేట మండలం నాయకులు సిగమాల రమేష్, రైల్వేకోడూరు నియోజకవర్గ విద్యార్థినాయకులు నన్నుం గణేష్, సిగమాల శివ, పుల్లంపేట యూత్ కాంగ్రెస్ నాయకులు సిగమాల రవి మొదలవారు పాల్గొన్నారు.

# పురవీధుల్లో వాసవి భక్త భజన మండలి వారిచే నగర సంకీర్తన



రైల్వేకోడూరు, మేజర్ న్యూస్ రైల్వేకోడూరు స్థానిక శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవాలయం నుండి ఆర్యవైశ్యులు ఎంతో భక్తితో ధనుర్మాలోసం ప్రతి రోజున ఉదయం 6:30 గంటల నుండి మొదలు పాత బజార్ మరియు కొత్త బజార్ వీధుల్లో భజనలు చేస్తూ సంక్రాంతి పండగ వరకు ఈ భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుణిశెట్టి రమేష్ తెలిపారు. అంతేకాకుండా ప్రతిరోజు శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానము నుండి శ్రీ వాసవి భక్త భజన మండలి వారిచే నగర సంకీర్తన కావున ప్రతి ఒక్కరూ ప్రతిరోజు పాల్గొనాలని వారు తెలిపారు.

# చెరువు కమిటీ చైర్మన్, ఉప చైర్మన్‌కు సన్మానం



ఒంటిమిట్ట మేజర్ న్యూస్ ఇటీవల జరిగిన ఒంటిమిట్ట , చింతరాజు పల్లె చెరువు కమిటీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుంచి రాజంపేట ఇన్చార్జ్ సుగవాసి. బాలసుబ్రమణ్యం పాటూరి .గంగిరెడ్డిని , ఉప చైర్మన్గా కట్టా. యానాదయ్యను బలపరచడం జరిగింది. చింతరాజుపల్లి చెరువుకు చైర్మన్గా అప్పన్నగారి. కొండయ్యను, ఉప చైర్మన్గా వెంకటమల్లయ్య నాయుడుని సిఫారసు చేశాడు. ఈ నేపథ్యంలో ఒంటిమిట్ట చెరువు చైర్మన్గా పాటూరు. గంగిరెడ్డిని, ఉప చైర్మన్గా కట్టా. యానాదయ్యను చింతరాజు పల్లె చెరువు చైర్మన్గా అప్పన్న గారి .కొండయ్యను, ఉప చైర్మన్గా వెంకటమల్లయ్య నాయుడు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మంగళ వారం రాజంపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సుఖవాసి. బాలసుబ్రమణ్యం ఒంటి మిట్ట చెరువు, చింతరాజు పల్లె చెరువు చైర్మన్లు, ఉప చైర్మన్లుగా ఎన్నుకో బడిన పాటూరు. గంగిరెడ్డి , కట్టా. యానాదయ్య, వెంకట మల్లయ్య నాయుడు, అప్పన్న గారి. కొండయ్యను శాలువాలతో పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో మండల టిడిపి ఇన్చార్జ్‌నరసింహారెడ్డి, ఈశ్వరయ్య, కొత్తపల్లి . రాయుడు, గంగిరెడ్డి, యానాదయ్య, మల్లయ్యనాయుడు,కొండయ్య, ఎస్. వెంకటరమణ, .సుబ్బరాయుడు, రాజారెడ్డి, వేణుగోపాల్ ఉన్నారు.

# మీ భవిష్యత్తు కోసం విద్యుత్ ఆదా పై దృష్టి సారించండి



తంబళ్లపల్లె మేజర్ న్యూస్ విద్యార్థులు ఈ దశ నుండే భవిష్యత్తులో విద్యుత్ ఆదా కోసం అవగాహన చేసుకుని తల్లిదండ్రులకు సూచనలు ఇవ్వాలని ఎంఈఓ త్యాగరాజు పిలుపునిచ్చారు. మంగళవారం జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా మోడల్ స్కూల్, హైస్కూలలో విద్యుత్ శాఖ ఏఈ శేష కుమార్ ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు బొగ్గు, నీటి ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తు ఖర్చు పెరిగిందని దీనిని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తు ప్రణాళిక లో భాగంగా ప్రభుత్వం సౌర విద్యుత్తు, విండ్ పవర్ లపై దృష్టి సారించినట్లు చెప్పారు. విద్యుత్ ఆదా కోసం ఇండ్లలో ఎల్ఈడి బల్బులు వాడాలని సాధ్యమైనంతవరకు విద్యుత్ ఆదాచేసి సోలార్ విద్యుత్తు పై అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులు భవిష్యత్తు అంధకారం కాకుండా విద్యుత్ ఆదా చేసి సోలార్, విండ్ పవర్ పై కుటుంబ సభ్యులకు అవగాహన పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హేమంత్ కుమార్, హెడ్మాస్టర్ శ్రీనివాసులు, లైన్ ఇన్స్పెక్టర్ నాగరాజు,లైన్మెన్ శంకర సిబ్బంది నగేంద్ర, ప్రసాద్, అమీన్, వేణు, శేషు, భాస్కర్, రమేష్, కాలేశా, నాగేంద్ర, గోపిదిన్నె నాగేంద్ర, ఇంతియాజ్, శ్రీకాంత్, ప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.

# గర్భకోశ వ్యాధులపై పాడి రైతులు జాగ్రత్తగా ఉండండి

## డిఎల్‌డిఏ డాక్టర్ బాలసుబ్రహ్మణ్యం.



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ పాడి రైతులు పశువుల గర్భకోశ వ్యాధులపై అప్రమత్తంగా ఉండి సకాలంలో చికిత్సలు చేయించుకోవాలని పశు గణాభివృద్ధి సంస్థ ఈవో, డిఎల్‌డిఏ డాక్టర్ బాలసుబ్రమణ్యం హితవు పలికారు. మంగళవారం మండలం లోని కన్నెమడుగు పశువైద్య శిబిరం పరిధిలోని మర్రిమాకులపల్లెలో జరిగిన పశువైద్య శిబిరంలో ఆయన పాల్గొని పాడిరైతులకు గర్భకోశ వ్యాధులు, పలు రకాల వ్యాధుల నివారణ పట్ల పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా 55 పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స, చూడి పరీక్షలు, కట్ట నిలవని పశువులకు చికిత్సలు, పిడుదులు నివారణకు పిచికారి, దూడలకు నట్టల నివారణ మందు ఉచితంగా పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులు పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో తంబళ్లపల్లె పశువైద్యశాల ఏడి సుమిత్ర, కన్నె మడుగు పశు వైద్యురాలు డాక్టర్ సృజన శ్రీ, డాక్టర్లు విక్రమ్, ఉస్మాన్ వైద్య సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

# ముద్దలదొడ్డి రెవిన్యూ సదస్సుకు 8 సమస్యలు

తంబళ్లపల్లె , మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లె రెవిన్యూ పరిధిలోని బాలిరెడ్డి గారిపల్లి (ముద్దలదొడ్డి) పంచాయతీలో మంగళవారం జరిగిన రెవెన్యూ సదస్సుకు కేవలం ఎనిమిది సమస్యలు అధికారుల దృష్టికి వచ్చాయి. ఈ సందర్భంగా తాసిల్దార్ హరిప్రసాద్ మాట్లాడుతూ తమ భూములు రికార్డులు యందు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారని సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రైతులు, క క్షిదారులు తమ సమస్యలను తన దృష్టికి తెస్తే ఎప్పటికప్పుడు పరిష్కారానికి ముందుంటామని అదేవిధంగా సమస్యల పరిష్కారానికి రైతులను కార్యాలయం చుట్టూ తిప్పుకోరాదని రెవెన్యూ సిబ్బందికి సూచనలిస్తున్నట్లు చెప్పారు. జటిలమైన సమస్యల పరిష్కారానికి రైతులు సమన్వయం పాటించి రెవెన్యూ అధికారులకు సహకరించి పరిష్కరించుకోవడానికి రెవెన్యూ సదస్సులు వేదికగా చేసుకోవాలని కోరారు. ఈ సదస్సులో డిటి రవీంద్ర, ఆర్ ఐ ముద్దు క్రిష్ణ, సర్వేయర్ నరేంద్ర, దేవాదాయ శాఖ రికార్డ్ అసిస్టెంట్ కొండకిట్ట, ఫారెస్ట్ అధికారి రామరాజు, వీఆర్వోలు, వీఆర్ఏలు, రైతులు పాల్గొన్నారు.

# ధోబి ఘాట్ ఏర్పాటుకు ఏకరా స్థలం కేటాయించండి



మదనపల్లె, మేజర్ న్యూస్ : మదనపల్లి మున్సిపల్ పరిధిలోని రెండో వార్డు జగన్ కాలనీ సమీపంలో ఉన్న దోబీ ఘాటును రజక సంఘం నాయకులు ముసలికుంట నాగయ్య, కృష్ణమూర్తి, ముద్దిమడుగు రామ్మూ ర్తి ఆహ్వానం మేరకు మంగళవారం ఎమ్మెల్యే షాజహాన్ బాషా సందర్శించారు. ధోబి ఘాట్ వద్ద నెలకొన్న సమస్యలను స్థానికుల నుండి అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే ధోబి ఘాట్ నిర్మా ణం కోసం ఎకరా ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాల్సిందిగా రెవిన్యూ అధికారు లకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రజకుల కష్టాలను పట్టించు కున్న నాయకులు లేరని,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో బీసీలకు సముచిత స్థానం కల్పించడం జరుగుతోందన్నారు. ఇక్కడ ధోబి ఘాట్ కోసం ఎకరా స్థలాన్ని కేటాయించడం అందుకు నిదర్శనమని కొనియాడారు. ధోబి ఘాట్ కోసం ఎక్కడా స్థలాన్ని కేటాయించడంతో ఎమ్మెల్యే షాజహాన్ బాషాను రజక సంఘం నాయకులు ముసలికుంట నాగయ్య, రామమూర్తి, కృష్ణమూర్తిలు అభినందించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కవిత, జాఫరున్నీషా, రెడ్డి భూ, రఘుపతి నాయుడు, ప్రభాకర్, ఒకటో వార్డు ఇంఛార్జి కంచర్ల మల్లికార్జున నాయుడు, ఖాసీం, మహబాషా, రెవెన్యూ అధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# చేతివృత్తుల వారికి చేయూత అందిస్తాం

## సబ్ కలెక్టర్ వైకోం నదియాదేవి

రైల్వే కోడూరురూరల్, మేజర్ న్యూస్ చేతివృత్తుల వారికి చేయూత అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, వారికి ప్రత్యేక గుర్తింపుని ఇచ్చి వారు తయారు చేసే వస్తువులను ప్రభుత్వం వారే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటామని రాజంపేట సబ్ కలెక్టర్ వైకుం నదియాదేవి తెలియజేశారు. మంగళవారం రైల్వే కోడూరు మండలం లక్ష్మిగారిపల్లి గ్రామాన్ని సందర్శించిన సబ్ కలెక్టర్ చేతితో తయారు చేసిన చెక్క బొమ్మలకు జియోగ్రాఫికల్ ఐడెంటిఫికేషన్ ట్యాగింగ్ కోసం గ్రామస్తులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె చేతితో తయారు చేసిన చెక్క బొమ్మలను పరిశీలించి వారిని అభినందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగార్జున పాల్గొన్నారు.

# మిట్స్ కళాశాలలో అంతర్జాతీయ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం

కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లో ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం వారు మంగళవారం నుండి ఐదురోజులపాటు అంతర్జాతీయ ఫాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంను నానోటెక్నాలజీపై (ఐఈఈఈ) సమ్మర్ స్కూల్ గా నిర్వహించారు. నానోటెక్నాలజీ ఫర్ ఇంటిగ్రేటెడ్ కంప్యూటింగ్,రోబోటిక్స్,హెల్త్‌కేర్ ఎన్విరాన్‌మెంటల్ సస్టైనబిలిటీ అను అంశంపై అంతర్జాతీయ స్థాయిలో అధ్యాపకులకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ వై. విజయలత,చైర్మన్ (ఐఈఈఈ) హైదరాబాద్ విభాగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ (ఐఈఈఈ) సభ్యత్వం ప్రాముఖ్యతను విస్తారమైన వృత్తిపరమైన ప్రయోజనాలను అధ్యాపకులకు వివరించారు. సభ్యత్వం ద్వారా,విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు, మెంటర్‌షిప్ అవకాశాలు మరియు పరిశోధన మరియు ప్రాజెక్ట్ అభివృద్ధి కోసం (ఐఈఈఈ ఎక్సప్లోర్) వంటి వనరులను పొందవచ్చునన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సంతోష్ ఎస్,చైర్, ఐఈఈఈ (ఎన్టీసీ), హైదరాబాద్,డాక్టర్ ఎం.ఏ. జబ్బార్, కార్యదర్శి, ఐఈఈఈ హైదరాబాద్ విభాగం,డాక్టర్ వి. జయ ప్రకాషన్, కోశాధికారి, ఐఈఈఈ హైదరాబాద్ విభాగం, ప్రొ. జేమ్స్ మోరిస్, ఐఈఈఈ ఎన్టీసీ ప్రెసిడెంట్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సంక్షేమ పాలనకు సరైన నిర్వచనం చెప్పిన శ్రీకృష్ణదేవరాయలు

మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణం శివారులో వై జంక్షన్ శ్రీకృష్ణదేవరాయల సర్కిల్ నందు శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ప్రతిష్ఠించి మంగళవారం నాటికి ఏడాది పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా మదనపల్లి బలిజ జెఎసి ఆధ్వర్యంలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు జరుపుకున్నారు. అధ్యక్షులు వై. యస్. మునిరత్నం,వర్కింగ్ ప్రెసిడెంట్ రేగడి ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు, వైస్ ప్రెసిడెంట్ గుండాల రామచంద్ర, గౌరవ సలహదారులు మునిగోపాల కృష్ణ, ధనలక్ష్మి, బీవీ రమణ,జాయింట్ సెక్రెటరీలు సుంకర రామచంద్ర, బండి బాలాజీ,రెడ్డి శ్రీనివాసులు,పసుపులేటి వరప్రసాద్, కిరణ్ కుమార్ రాయల్, చంటి, రామచంద్ర,సుధాకర్ హాజరయ్యారు. మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల కీర్తిప్రతిష్టలు దేశవ్యాప్తం చేయడమే తమ లక్ష్యమన్నారు. నూతన మదనపల్లి జిల్లాకు శ్రీకృష్ణదేవరాయల జిల్లాగా నామకరణం చేయాలని వారు కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# అంకాలమ్మకు విశేష పూజలు



తొండూరు, మేజర్‌న్యూస్ : లోక కల్యాణం కోసం గ్రామ దేవత శ్రీ అంకాళమ్మ వారికి మంగళవారం ఉదయం అభిషేకం,విశేష పూజలు చేశార. మండల పరిధిలోని ఇనగలూరు మంగళవారం శ్రీఅంకాళమ్మ వారికి 41 రోజు కావడంతో దేవస్థానంలో ఈ విశేష పూజలు జరిపించబడింది. ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మ వారికి అభిషేకం,విశేష అర్చనలు,పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. గ్రామదేవత అంకాళమ్మ ఆలయం,ప్రధాన ఆలయానికి . ఆ తరువాత లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంక ల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్ధోదకం, కుంకు మోదకం, గంధోదకం, పుష్పోదకం, విశేష అభిషేకం పూజలను నిర్వహించ బడ్డాయి.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు



తొండూరు, మేజర్‌న్యూస్: గ్రామాల్లో నెలకొన్న భూముల సమస్య లను పరిష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని తహసీ ల్దార్ బి.రామచంద్రుడు అన్నారు. మంగళవారం మండలంలోని బూచుపల్లి రైతు భరోసా కేంద్రంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూముల కొలతలు పట్టాదారు పాసు పుస్తకాలు,ఆన్లైన్ లో భూములు ఎక్కించుట,భూసర్వేలు తదితర వాటిపై అర్జీలను రైతులు సమర్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రైతులు ఇచ్చిన అర్జీలను ఆన్లైన్లో ఎక్కించి త్వరితగతిన సమస్యలను పరిష్కరిస్తామన్నారు.కార్యక్రమంలో రీసర్వే డిటీ రాజేశ్వరి డిప్యూ టీ తహసీల్దార్ రామకృష్ణ రెడ్డి మండల సర్వే రాఘవేంద్ర అరేయ్ ఏసోబు విఆర్ఓ నాగరాజు రైతులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్‌గా అన్నారెడ్డి వెంకటలక్ష్మి రెడ్డి



వేంపల్లి, మేజర్‌న్యూస్: సాగునీటి సంఘాల డిస్ట్రిబ్యూటర్ కమిటీ అధ్యక్షుడు మరియు ఉపాధ్యాక్షుడి ఎన్నికలు సోమవారం జరిగాయి. పి బి సి కెనాల్ కు సంబంధించిన నీటి పంపిణీ కమిటీ సభ్యులు అన్నా రెడ్డి వెంకటలక్ష్మి రెడ్డి ని డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి మండల కన్వీనర్ సింగారెడ్డి రామ మునిరెడ్డి, తొండూరు మండల కన్వీనర్ శివ మోహన్ రెడ్డి , టిడిపి సీనియర్ నాయకులు బాలస్వామి రెడ్డి, షబ్బీర్, జగన్నాథ్ రెడ్డి మరియు పీబీసీ కమిటీ సభ్యులు అన్నా రెడ్డి మల్లికార్జున్ రెడ్డి పేర్ల బాల వెంకట గారి రాజశేఖర్ రెడ్డి అన్నవరం పద్మావతి తదితరులు పాల్గొన్నారు

# రాయలసీమ సదస్సును జయప్రదం చేయండి



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : విద్యుత్ కార్మిక ఉద్యోగుల సమస్యల సాధన కోసం ఏపీ విద్యుత్ ట్రేడ్ యూనియన్ ట్రబుల్ కమిటీ కడపలో తలపెట్టిన రాయలసీమ జిల్లాల ప్రాంతీయ సదస్సుకు ఉద్యోగులు కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని మంగళవారం విలేకరుల సమావేశంలో ట్రేడ్ యూనియన్ స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నపూస సుబ్బిరెడ్డి కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న 25 వేల కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు ఐదు సంవత్సరాలుగా ఏ ఒక్కటి పరిష్కరించబడలేదన్నారు. కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇవ్వడం అధికారంలోకి రాగానే విస్మరించడం పాలక పార్టీ పరిపాటిగా మారింది అన్నారు. 2018లో చంద్రబాబు ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో కాంట్రాక్ట్ కార్మికులకు 100% వేతనాలు పెంచడమే కాకుండా వేదన సవరణ ఆలస్యమైన నెలకు అలియాస్ కూడా ఇచ్చారని గుర్తు చేశారు. విద్యుత్ ఉద్యోగులకు రెండు బియ్యలు పెండింగ్లో ఉన్నాయని, అలాగే పిఆర్సి బకాయిలు ఆలస్యం అవుతున్నాయని వాటిని పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. కింది స్థాయి ఖాళీ పోస్టులను 10 సంవత్సరాలుగా భర్తీ చేయలేదని దీని ఫలితంగా ఉన్న కార్మికుల మీద పని భారం పెరుగుతుందని వెంటనే ఖాళీగా పోస్టులు భర్తీ చేయడంతో పాటు పెరుగుతున్న సర్వీసులకు అనుగుణంగా పోస్టులను పెంచాలని డిమాండ్ చేస్తు న్నామన్నారు. గత ప్రభుత్వం అడ్డగోలుగా చేసిన పిపిఏ ల్యాండ్ రద్దు చేయాల ని ఏపీ జెన్కోను బలోపేతం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ప్రాంతీయ సదస్సును నిర్వహించి ఉద్యోగులను, కార్మికులను సంఘటిత పరిచి భవిష్యత్తు కార్యచరణ చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో స్ట్రగుల్ కమిషన్ నాయకులు వెంకటస్వామి, కొండారెడ్డి, హరి, ఓబుల్ రెడ్డి నరసింహులు, గిరిబాబు, చిన్న రెడ్డి, గంగయ్య పుల్లారెడ్డి లతో కలిసి కరపత్రాలు విడుదల చేశారు.

## మహిళపై మార్వాడీ షాప్ యజమాని దాడి

### దాడిని ఖండిస్తున్న ప్లే వుడ్ అసోసియేషన్ యాజమాన్యం



పులివెందుల అర్బన్, మేజర్ న్యూస్ : పులివెందులలోని మెయిన్ బజార్లో ఉన్నటువంటి మార్వాడి షాప్ నందు పులివెందుల మండలంలోని ఒక మహిళ షాపు నందు వస్తువులు కొనడానికి వెళ్లి అవి వారికి నచ్చక తిరిగి తీసుకొని డబ్బు ఇవ్వమంటే మహిళపై దురుసుగా ప్రవర్తించి ఆ మహిళపై చేయి చేసుకున్న మార్వాడీ షాప్ యాజమానివెంటనే క్షమాపణ చెప్పాలని పులివెందుల ప్లే వుడ్ అసోసియే షన్ ప్రెసిడెంట్ సాలెముల బాబు తెలిపారు ఈ సందర్భంగా సాల ముల బాబు మాట్లాడుతూ ఎక్కడో వేరే రాష్ట్రం నుంచి వ్యాపారం కోసంపులివెందుల కొచ్చి మార్వాడీల దౌర్జన్యాలు ఎక్కువైపోయినా యి స్థానికులకు నాసికమైన వస్తువులు తక్కువ రేటుకి ఆశ చూపించి అవి వారికి నచ్చక వారు ఇదేమిటని ప్రశ్నించిన వారిపై గతంలో కూడా దురుసుగా ప్రవర్తించారు అలాగే గత రెండు రోజులు కింద ట ఒక మహిళ విషయంలో కూడా కొట్టడం చానా దుర్మార్గమని ఏదైనా ఉంటే వ్యాపారం పరంగానే చూసుకోవాలని కానీ ఈ విధముగా చేయి చేసుకోవడం ఇలాంటివి ఘటనలు మరొకసారి పురానితం కాకుండా చూసుకోవాలని లేదంటే మా ప్లే వుడ్ అసోసియేషన్ తరపున చర్యలు తప్పవని తెలిపారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఏవో మ్యాగీ



చాపాడు, మేజర్‌న్యూస్ : చాపాడు మండల పరిధిలోని పెద్ద గులువ లూరు గ్రామంలో మంగళవారం మండల వ్యవసాయ అధికారిని మ్యాగీ ఆధ్వ ర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మ్యాగీ మాట్లాడుతూ రాబోయే 3రోజులలో వర్షం కురిసే అవకాశం ఉన్నందున రైతులు కోసిన ధాన్యాన్ని టార్పాలిన్ పట్టలతో కప్పి వలసినదిగా తెలియజేసారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం 16వ తేదీ చివరి తేదీ అని తెలపడం జరిగింది మరియు గడువు పెంచమని ప్రభుత్వాని కోరడమైనదని తెలిపారు. వరి పంటలో ఎరువులు మరియు పురుగుల యజమాన్యం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీఎఏ మాధవిలత మరియు పెద్ద గులువలూరు సర్పంచ్ పి.రాజేశ్వర్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

## శివ నారాయణ




జమ్మలమడుగు అర్బన్, మేజర్‌న్యూస్:రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వీరణాల.శివ నారాయణ డిమాండ్ చేశారు.స్థానిక పాత బస్టాండ్ గాంధీ విగ్రహం వద్ద ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో విద్యుత్ బిల్లుల దగ్ధం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా శివ నారాయణ మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూటమి నేతలు అధికారంలోకి వస్తే ట్రూ అప్ చార్జీలను,కరెంటు చార్జీలను పెంచబోమని హామీ ఇచ్చారన్నారు.ఈ హామీ అమలుకు కట్టుబడి ఉండాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం డిమాండ్ చేస్తున్నదన్నారు.కడప జిల్లాలో 10 లక్షలకు పైగా విద్యుత్ వినియోగదారులు ఉన్నారని, ప్రతి వినియోగదారుడి మీద సాధారణంగా వచ్చే బిల్లుకు అదనంగా 60 నుంచి 120 శాతం దాకా భారం పడిందన్నారు.ప్రతి కుటుం బానికి ఈ చార్జీల అదనపు భారం తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు.విద్యుత్ రంగంలో కీలకమైన మార్పులు తెచ్చి ప్రజల మీద పెద్ద ఎత్తున భారాలు మోపుతున్నారని ఆయన విమర్శించారు.స్మార్ట్ మీటర్ల బిగింపు వల్ల ప్రతి వినియోగదారుడికి 10 వేల నుండి 25వేల దాకా అదనపు భారం పడబోతుందన్నారు.పీక్ అవర్ డిమాండ్ పేరుతో కరెంటు వినియోగాన్ని వినియోగించే కాలాన్ని బట్టి విద్యుత్ యూనిట్ ధర నిర్ణయం జరగబో తుందన్నారు.ఈ పద్ధతి అమలు అయితే విద్యుత్ పుష్కలంగా అందుబాటులో ఉన్న సామాన్య ప్రజానీకం విద్యుత్తును వినియోగించే స్థితి లేకుండా పోతుందన్నారు ఆయన అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజానీకం పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధపడాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం విద్యుత్ బిల్లులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు పల్లా.లక్ష్మి నారాయణ,చంటి, గోరిగే. కృష్ణ, నారాయణ, శ్రీను, రమణ తదితరులు పాల్గొన్నారు.

# పసుపు,కుంకుమ,చీర,గాజులను గౌరవ ప్రదంగా బహూకరించారు డాక్టర్ అన్నా.డి

వేముల, మేజర్‌న్యూస్: వేముల మండలంలోని గ్రామాభివృద్ధిలో భాగమైన పకృతి వ్యవసాయం మరియు డాక్రా మహిళా అభివృద్ధికి సంబంధించినటువంటి పలు కార్యక్రమాలలో యూరోపియన్ ఇటలీ దేశం బృంద సభ్యుడు అయినటువంటి డాక్టర్ అన్నా డి మంగళవారం సందర్శించి పరిశీలించారు.అందులో భాగంగా యూరోపియన్ ఇటలీ దేశం బృంద సభ్యుడు డాక్టర్ అన్నా.డి శనివారం ఉదయం వేముల మండల పరిధిలోని స్థానిక దుగ్గన్నగారి పల్లె గ్రామంలో మహిళా రైతులచే అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ విధానాలు, వారు పండిస్తున్న చామంతి పూలు మరియు పలు పంటలు బుడ్డశనిగ పంట పరిశీలించారు.ప్రకృతి వ్యవసాయ విధానాలలో ఏ గ్రేడ్ మరియు ఏటీఎం మోడల్ కూరగాయల సాగు విధానాన్ని గురించి మహిళా సంఘ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా దుర్గన్నగారి పల్లె మహిళా రైతులతో గ్రామ సమాఖ్య ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి డ్వాక్రా మహిళలు పకృతి వ్యవసాయ విధానాలను అమలు చేస్తున్న పద్ధతులను ఖర్చులు తగ్గించి,ఆదాయ మార్గాలను పెంచుకోవడం ద్వారా వ్యవసాయం జీవనోపాధిగా ఉన్న రైతుల యొక్క అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.గ్రామ సమాఖ్య కార్యవర్గ సమావేశానికి ప్రత్యేక అనుసంధానకర్తగా వ్యవహరించిన వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు మహిళా రైతులు అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయం పద్ధతులు,ఉపయోగాలు ఆదాయ మార్గాలను సభ్యులు తెలుపగ తర్జుమా చేసి వివరించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలు గ్రామ సమాఖ్యలు మండల మహిళా సమాఖ్య ప్రకృతి వ్యవసాయ విధానాలను రాజీలేని సూత్రాలను అమలు,కాషాయాలు తయారీ,జీవ ఎరువులు ఘన ద్రవ జీవామృతం తయారీ విధానాలు మహిళా రైతులకు ఎప్పటికప్పుడు సంఘాల మీటింగ్ ల ద్వారా చైతన్యం పరుస్తూ అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.ప్రకృతి వ్యవసాయం విధానాలలో పండించిన పంటలకు ధర మరియు మార్కెటింగ్ వసతులు కల్పనకు సంఘ సభ్యుల నెట్వర్క్ ఉపయోగపడుతున్నాయని



తెలిపారు.డ్వాక్రా మహిళలకు అప్పులు అవసరం ఉన్నపుడు వ్యవసాయంలో పెట్టిబడులకు డ్వాక్రా సంఘాలు ఉపయోగపడుతున్నాయని ప్రకృతి వ్యవసాయ విధానంలో పండించే పంటలకు మరియు రసాయనిక ఎరువులు వాడి పండించే పంటలకు చాలా తేడా ఉన్నదని ఖర్చులు తగ్గించుకోవడంలో ప్రకృతి వ్యవసాయం ఉపయోగపడుతుందని మహిళా సంఘ సభ్యులు శాంతి,లక్ష్మి దేవి వివరించారు.పులివెందుల డివిజన్ ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ ప్రతాప్ మాట్లాడుతూ సాయిల్ మేనేజ్మెంట్ వాటర్ మేనేజ్మెంట్ కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ గురించి వివరించారు.అనంతరం గ్రామ సమాఖ్య సభ్యులు భారత దేశ సంస్కృతి చాటుతూ కోలాటం నిర్వహించి,మన ఇంటికి వచ్చిన ఆడపడచు యూరోపియన్ డాక్టర్ అన్నా డి వారికి పసుపు కుంకుమ చీర గాజులు గౌరవ ప్రదంగా బహూకరించారు.అనంతరం డాక్టర్ అన్నా డి గ్రామసమాఖ్య కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సమాఖ్య కార్యదర్శి శాంతి కో–శాఖఅధికారి చౌడమ్మ,గ్రామ సమాఖ్య అసిస్టెంట్ గంగా సౌజన్య,ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇంచార్జ్,వెంకటేష్ ఐ.సి.ఆర్.పి లక్ష్మీదేవి,కమ్యూనిటీ కోఆర్డినేటర్ నాగేశ్వరి,డ్వాక్రా మహిళలు,ప్రకృతి వ్యవసాయం రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు

# దళితుల జీవితాలతో ఆడుకుంటున్నటువంటి బిపిఎం ప్రసాదరావు, అతని భార్యను వెంటనే అరెస్ట్ చేయాలి



జమ్మలమడుగు రూరల్, మెజర్ న్యూస్: జమ్మలమడుగు సబ్ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి కొండాపురం మండలం తాళ్ల పొద్దుటూరు సబ్ పోస్ట్ ఆఫీస్ లో ఉన్నటువంటి బుక్కపట్నం బ్రాంచ్ పోస్ట్మాస్టర్ ప్రసాదరావు, అతని భార్యను వెంటనే అరెస్ట్ చేయాలని సామాన్య దళితులు రవి, దీన్నే వాళ్ల జీవ పత్రిక ముఖ్యంగా కొట్టారు. ఆర్థికంగా సామాన్య ప్రజల నుండి డబ్బులు తీసుకొని సమయానికి చెల్లించకుండా వారి యొక్క జీవితాలను అతలాకుతలం చేస్తున్న ప్రసాదరావు, అతని భార్యను పోలీసులు వెంటనే అరెస్ట్ చేయాలి. బుకపట్నం ప్రసాదరావును విధులనుండి వెంటనే తొలగించాలని ప్రొద్దుటూరు పోస్టల్ సూపరింటెండెంట్ వారికి వినతి చేస్తామని తెలియజేశారు. సామాన్య దళిత ప్రజలకు మోసం చేసిన బుక్కపట్నం ప్రసాదరావు, అతని భార్యను కఠినంగా శిక్షించాలని కోరారు.

# సుస్థిర అభివృద్ధి పై అవగాహన సదస్సు

## జిల్లా పరిషత్ సీఈవో ఓబులమ్మ



కమలాపురం, మేజర్‌న్యూస్: గ్రామ పంచాయతీ సుస్థిరాభివృద్ధిలో అన్ని శాఖలకు చెందిన అధికారులు భాగస్వాములు కావాలని జెడ్పీ సీఈవో ఓబులమ్మ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ సభాభవనంలో మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, పలు శాఖలకు చెందిన సచివాలయ ఉద్యోగులకు సుస్థిరాభివృద్ధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీఈవో హాజరై మాట్లాడారు. సమన్వయంతో పని చేసి పంచాయతీల అభివృద్ధికి కృషిచేయాలన్నారు. ఎంపీడీవో జ్యోతి మాట్లాడుతూ గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వం 9 అంశాలతో కూడిన లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. పంచాయతీలకు వచ్చే రాబడి. సాధారణ నిధుల లభ్యతను దృష్టిలో ఉంచుకొని 'ముందస్తుగానే గ్రామ అభివృద్ధి ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. అనంతరం బాల్యవివాహాలను రద్దు చేయాలని ప్రతిజ్ఞ చేశారు. తరువాత కార్యాలయంలో జరుగుతున్న మరమ్మత్తు పనులను ఆమె పరిశీలించారు. మాస్టర్ శిక్షకులు నిరంజన్ రెడ్డి,, కెజియా, ఏపీఎం గంగాధర,రాఘవరెడ్డి, రాజేశ్ పాల్గొన్నారు.

# జాకీర్ హుస్సేన్ మృతి సంగీత అభిమానులకు తీరనిలోటు

## టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి ఎస్ అమీర్ బాబు

కడప కల్చరల్ మేజర్ న్యూస్: ప్రముఖ తబలా విద్యా %శీ%సు డు జాకీర్ హుస్సేన్ మరణం సంగీత అభిమానులకు తీరని లోటు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్య క్షులు ఎస్ అమీర్ బాబు అన్నారు సోమవారం రాత్రి నా జాకీర్ హుస్సేన్ తుది శ్వాస విడిచారు మంగళవారం అమీర్ బాబు నగరం లోని ఆయన కార్యాల యంలో జాకీర్ హుస్సేన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ జాకీర్ హుస్సేన్ తన చిన్ననాటి నుండి తన తండ్రి వస్తాద్ అల్లరక వద్ద తబలను నేర్చుకుని 11 సంవ త్సరాల లోనే ఎన్నో కచేరీలను నిర్వహించి చిన్న పెద్ద అనే లేకుండా అందరి మనలను పొందిన తబలా సంగీత కళాకా రుడు జాకీర్ హుస్సేన్ మరణం ప్రతి ఒక్క సంగీత కళాకారులకు తిరని లోటని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో సంగీత అభిమానులు టిడిపి నాయకులు అబ్దుల్ రాయల్ కరీముల్లా, నాసర్వలి. బుల్లెట్ నూర్ భాషా. ఏజాస్. ఆదిల్.తోసీఫ్. కరీం తదితరులు పాల్గొన్నారు



# సుస్థిరాభివృద్ధి పేదరిక నిర్మూలనపై రెండవ రోజు శిక్షణా తరగతులు




పెండ్లి మర్రి, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన పెండ్లి మర్రి ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం సుస్థిరాభివృద్ధి పేదరిక నిర్మూలన పై మంగళవారం రెండో రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి పరిశీలకు రాలు భార్గవి, హాజరైశిక్షణ కేంద్రంను సందర్శించడం జరిగినది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించడంలో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు అదేవిధంగా గ్రామాల్లో పారిశుధ్యం త్రాగునీటి మరియు మహిళా సాధికారత, చిన్నారుల భద్రత అంశాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జగన్మోహన్ రెడ్డి, ఈవోపిఆర్‌డి శివరాం రెడ్డి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీపతి, గంగులయ్య, పాల్గొన్నారు.

# కడపలో ఘనంగా వైఎస్ షర్మిలారెడ్డి జన్మదిన వేడుకలు




కడప సిటి మేజర్ న్యూస్: నగరంలోని 5వ డివిజన్, అశోక్ నగరలో మంగళవారం వైఎస్ షర్మిలారెడ్డి జన్మదిన వేడుకలు కడప అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి జకరయ్య నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయ జ్యోతి షర్మిలారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, షర్మిలారెడ్డి జన్మదినం స్ఫూర్తితో ప్రజా సమస్యలను పరిష్కరించడం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమా లను ముందుకు తీసుకెళ్లడం లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. అదేవిధంగా, నీటి సమస్యలు, డ్రైనేజీ సమస్యలు, రేషన్ కార్డు, పింఛన్ సంబంధిత సమస్యలు ఉంటే మమ్మల్ని వెంటనే సంప్రదిం చవలసిందిగా విజ్ఞప్తి చేశారు. సంబంధిత అధికారుల దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్లి పరిష్కారం చేయడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కడప నగర కాంగ్రెస్ అధ్యక్షుడు టి.కె. అఫ్జల్ ఖాన్, పీసీసీ ప్రధాన కార్యదర్శి అలీ ఖాన్, యువ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుశీల్ కుమార్, మార్తమ్మ, మల్లెం విజయభాస్కర్, ప్రసాద్ గౌడ్, కుల్లయ్య, ఫజ్లుల్లా, ఫక్రుద్దీన్, నగరత్న గౌడ్, శ్యామలమ్మ, సంజయ్ కాంత, హమీద్ తదితరులు పాల్గొన్నారు